VISALAANDHRA VIJAYAWADA Phone No 376

700152

విశాలాంధ్ర

7 నంపుటి • విజయవాడ శనివారం మార్గశిరం 29 1880 [డిసెంబరు 20-1958] • సంచిక 269

* 4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టర్డు నెం. A 193

నూతన సౌకర్యములతో విజయవాడలో నిర్మించిన

శ్రీనివాస మహల్

ప్రారంభోత్సవ శుభ సమయమున మా శుభాకాంక్షలు

స్క్రీన్ ఆర్ట్స్

పబ్లిసిటి కన్‌సర్న్స్

గాంధీనగరం : విజయవాడ.

బొంబాయి రాష్ట్రంపై ప్రధాని ప్రకటన చేయాలి

రాజ్యసభలో శ్రీ భూపేష్‌గుప్త డిమాండ్

న్యూఢిల్లీ, డిసెంబరు 19

నిన్న ఉదయంనుండి పార్లమెంటు భవనంముందు కదలకుండా కూర్చొన్న సంయుక్త మహారాష్ట్ర ప్రదర్శకుల విషయమై నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీభూపేష్‌గుప్త ప్రస్తావించారు. తాను నోటీసు యిచ్చిన తీర్మానాన్ని గురించి శ్రీ భూపేష్ గుప్త సభాధ్యక్షుల దృష్టికి తీసికొనివచ్చి బొంబాయి ద్విభాషా రాష్ట్రి సమస్యపై ప్రధానమంత్రి, కేంద్ర వ్యవహారాలమంత్రి ఒక ప్రకటన చేయాలని కోరారు.

చైనా పంథా ఆదర్శప్రాయమని ఆచార్య వినోబా భావే ప్రశంస

సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే నిర్దిష్టచర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

గంగాద్ (అహ్మదాబాదు జిల్లా), డిసెంబరు 18

చైనా ప్రభుత్వం భూసమస్యను పరిష్కరించిన పంథా ఆదర్శప్రాయమైనదని ఆచార్య వినోబా భావే మెచ్చుకొంటూ నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు.

ఈ సభలో ప్రధాని నెహ్రూతో కూడా ప్రసంగించారు.

ఆచార్య వినోబా తన ప్రసంగంలో యిలా అన్నారు.

మన దేశంలోని ప్రజల మనస్సులను నేను తెలుసుకొన్నంతవరకూ వారు కనపడుతున్న దేమంటే భూసమస్యా పరిష్కారానికీ, ఇతర సమస్యల పరిష్కారానికీ ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలను తీసుకోవాలని వారు కోరుతున్నారు. అలాంటి చర్యల కోసం వారు ఎదురు చూస్తున్నారు. కూడా ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకొంటే ప్రజల సహకారం పెద్ద ఎత్తున లభించగలదని నా కనంపూర్ణమైన విశ్వాసం వుంది.

చైనాలో భూసమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రభుత్వం పూనుకొన్నది. అందుకు ప్రజలు ఎంతగానో సహకరించారు. చైనా ప్రభుత్వం దశలవారీగా ప్రజలను తన వెంట తీసుకొనివెళ్ళుతూ వారిలో అపారమైన ఉత్సాహాన్ని కలుగజేస్తున్నది. అందుకే అక్కడ ప్రభుత్వంతో చైనా ప్రజలు అంత హెచ్చుగా సహకరించుకున్నారు. చైనా ప్రభుత్వం భూసమస్యను పరిష్కరించడంలో జేబట్టిన పద్ధతులే అక్కడి ప్రజల్లో ప్రభుత్వంపై అపారమైన విశ్వాసాన్ని కలుగజేసిందని నేను విశ్వసించుకున్నాను.

చైనాలో భూసమస్యను పరిష్కరించడానికి ఎలా ప్రయత్నించారో ప్రధాని నెహ్రూతో కూడ చెప్పారు. భూసమస్యపరిష్కారంలో చైనా-భారత దేశాల్లోని పరిస్థితులు కూడా ఒకే విధంగానే వున్నాయి. చైనాలో ఏమి జరుగుతున్నదో పోస్టుమాన్‌తరం కూడ ప్రధాని నెహ్రూతో అక్కడి సమాచారాన్ని అందజేశారు.

ఆ తరువాత ఆచార్య వినోబా చైనాలో అమలు జరిపిన భూసంస్కరణల విధ దశలను వివరించి చివరికి ప్రజాకమ్యూన్‌ల స్థాపన దశకు వారు ఎలా వెళ్ళారో తెలియజేశారు. మన దేశంలో కూడా యిప్పటివరకూ అణగారి, అట్టడుగున ప్రుగ్గుతున్న ప్రజల దారిద్ర్యాన్ని త్వరత్వరగా తొలగించ తలపెన్న సమయమూ వస్తున్నదైనదని ఆచార్య భావే హెచ్చరించారు.

ప్రధానినెహ్రూతో కూడ జరిపిన సంభాషణలను గురించి ఆచార్య వినోబా ప్రస్తావించి, ప్రధానసమస్యలపై కూడ కూడా ఏకాభిప్రాయానికే కలిగివున్నామని తెలిపారు. ఏదైనా విదేశమంటే అది విదేశాల్లో మాత్రమే నన్నారు. "గంగా యమునా నదులకలే సేమిద్దరం చేరుతున్నవి, దేశానికి సంబంధించి విషయాలపై కలుస్తూ వుంటాం."

రాష్ట్రంలో పరిశ్రమలకే మొదటి ప్రాధాన్యం

అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చలో శ్రీ సుందరయ్యగారి ప్రసంగం

("విశాలాంధ్ర" విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 18

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నేడు అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించింది. ఈ బిల్లుపై జరిగిన చర్చసందర్భంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు ప్రసంగిస్తూ, టెల్కో కంపెనీ షేర్లను ఆంధ్రప్రభుత్వం ఖరీదుచేయటాన్ని విశదంగా విమర్శించారు.

పబ్లిక్ వర్క్స్ డిమాండ్లపై జరిగిన చర్చలో పాల్గొని సుందరయ్యగారు ఇలా అన్నారు.

ఈ సందర్భంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ విషయం నేను ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. రాష్ట్రంలోని పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం అక్రమాలూ, లంచాలతో టెల్కో కంపెనీ షేర్లకరణం నిరాకరించి వున్నట్టయితే రాష్ట్ర ప్రభుత్వం తన షేర్లను అమ్మటానికి వెనుకాడేదా? ఆ షేర్ల అమ్మకంద్వారా వచ్చిన డబ్బుతో మన రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి వినియోగించాలి.

హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ కంపెనికి అదనంగా మరొక రెండు లక్షల పెట్టుబడి అవసరమైనదన్న కారణంతో రాష్ట్ర ప్రభుత్వం ఆ కంపెనీని విక్రయించింది. కొన్ని చిన్న పట్టణాలలో అప్పుడే ప్రజా కమ్యూన్లను ఏర్పరిచారు.

అయితే పెద్ద పెద్ద పట్టణాలలో పేటి నిర్మాణాన్ని ప్రస్తుతానికి కొనసాగించడం కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ఒక తీర్మానం చేసింది. పదేళ్ల తరువాతలో కూడిన ఈ తీర్మానాన్ని ఈ రోజు రాత్రి పెకింగ్‌లో ప్రచురించారు. చైనాలోని కొంగరాళ్ళ విదేశ పత్రికా విలేఖరులకు కూడా ఈ తీర్మానాన్ని అందజేసింది. దీనిలో ఈ విషయ విషయాలున్నాయి.

ప్రజా కమ్యూన్లు అత్యంత ప్రభుత్వం అధ్యంతరాలు తెస్తుంటే, ఈ సమస్యను కేంద్ర ప్రభుత్వ సమగ్ర కృత్యత్వ పరిష్కారానికి ఆంధ్ర ప్రభుత్వం నివేదించాలని శ్రీ సుందరయ్యగారు సూచించారు.

ఆర్థికమంత్రి చర్చకు సమాధానమిచ్చిన పిమ్మట సభవారు ఈ బిల్లును ఆమోదించారు.

మావో పట్ల చైనా బడిపిల్లల ఆప్యాయత

పెకింగ్, డిసెంబరు 18

మావో తాత చైనా రిపబ్లిక్ అధ్యక్ష పదవినుండి విరమించుకుంటున్నారని విదితమే. చైనాలో అనేకమంది బడిపిల్లలు కలసి ఏడవ వారంభించారు. అంతే, అంతకన్నా చాలమంచిపని చేయడానికీ, కమ్యూనిస్టు పార్టీ విషయాలపైనీ, ప్రభుత్వ విధానాలను రూపొందించేందుకూ, ఎక్కువకాలాన్ని వినియోగించడానికీ మావో ఈ పని చేస్తున్నారు గాని, మరే ఇతర కారణంతోనూ కాదని వివరించినమీదట ఊరడిల్లారని చైనా అధికారవర్గాలవల్ల తెలుస్తుంది.

రిపబ్లిక్ అధ్యక్షపదవి నుండి మావో విరమించుకుంటున్నారన్న నిర్ణయాన్ని అన్ని రంగాల్లోనూ, అన్ని స్థాయిల్లోనూ విపులంగా వివరించడం కొన్ని రోజులుగా చైనా దేశమంతటా సాగుతూంది.

ప్రజల దారిద్ర్య నిర్మూలనకు త్వరపడాలని హెచ్చరిక

గంగాద్ (అహ్మదాబాదు జిల్లా), డిసెంబరు 18

చైనా ప్రభుత్వం భూసమస్యను పరిష్కరించిన పంథా ఆదర్శప్రాయమైనదని ఆచార్య వినోబా భావే మెచ్చుకొంటూ నేడిక్కడ జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు.

ఈ సభలో ప్రధాని నెహ్రూతో కూడా ప్రసంగించారు.

ఆచార్య వినోబా తన ప్రసంగంలో యిలా అన్నారు.

మన దేశంలోని ప్రజల మనస్సులను నేను తెలుసుకొన్నంతవరకూ వారు కనపడుతున్న దేమంటే భూసమస్యా పరిష్కారానికీ, ఇతర సమస్యల పరిష్కారానికీ ప్రభుత్వం ఖచ్చితమైన చర్యలను తీసుకోవాలని వారు కోరుతున్నారు. అలాంటి చర్యల కోసం వారు ఎదురు చూస్తున్నారు. కూడా ప్రభుత్వం ఈ సమస్యల పరిష్కారానికి నిర్దిష్టమైన చర్యలను తీసుకొంటే ప్రజల సహకారం పెద్ద ఎత్తున లభించగలదని నా కనంపూర్ణమైన విశ్వాసం వుంది.

చైనాలో భూసమస్యను పరిష్కరించడానికి అక్కడి ప్రభుత్వం పూనుకొన్నది. అందుకు ప్రజలు ఎంతగానో సహకరించారు. చైనా ప్రభుత్వం దశలవారీగా ప్రజలను తన వెంట తీసుకొనివెళ్ళుతూ వారిలో అపారమైన ఉత్సాహాన్ని కలుగజేస్తున్నది. అందుకే అక్కడ ప్రభుత్వంతో చైనా ప్రజలు అంత హెచ్చుగా సహకరించుకున్నారు. చైనా ప్రభుత్వం భూసమస్యను పరిష్కరించడంలో జేబట్టిన పద్ధతులే అక్కడి ప్రజల్లో ప్రభుత్వంపై అపారమైన విశ్వాసాన్ని కలుగజేసిందని నేను విశ్వసించుకున్నాను.

చైనాలో భూసమస్యను పరిష్కరించడానికి ఎలా ప్రయత్నించారో ప్రధాని నెహ్రూతో కూడ చెప్పారు. భూసమస్యపరిష్కారంలో చైనా-భారత దేశాల్లోని పరిస్థితులు కూడా ఒకే విధంగానే వున్నాయి. చైనాలో ఏమి జరుగుతున్నదో పోస్టుమాన్‌తరం కూడ ప్రధాని నెహ్రూతో అక్కడి సమాచారాన్ని అందజేశారు.

ఆ తరువాత ఆచార్య వినోబా చైనాలో అమలు జరిపిన భూసంస్కరణల విధ దశలను వివరించి చివరికి ప్రజాకమ్యూన్‌ల స్థాపన దశకు వారు ఎలా వెళ్ళారో తెలియజేశారు. మన దేశంలో కూడా యిప్పటివరకూ అణగారి, అట్టడుగున ప్రుగ్గుతున్న ప్రజల దారిద్ర్యాన్ని త్వరత్వరగా తొలగించ తలపెన్న సమయమూ వస్తున్నదైనదని ఆచార్య భావే హెచ్చరించారు.

ప్రధానినెహ్రూతో కూడ జరిపిన సంభాషణలను గురించి ఆచార్య వినోబా ప్రస్తావించి, ప్రధానసమస్యలపై కూడ కూడా ఏకాభిప్రాయానికే కలిగివున్నామని తెలిపారు. ఏదైనా విదేశమంటే అది విదేశాల్లోనే మాత్రమే నన్నారు. "గంగా యమునా నదులకలే సేమిద్దరం చేరుతున్నవి, దేశానికి సంబంధించి విషయాలపై కలుస్తూ వుంటాం."

రిక్షా కార్మికులపట్ల సౌహార్దత ప్రకటించండి

కార్మిక నాయకులు శ్రీ బాలాజీ దాసుగారి ప్రకటన

విజయవాడ, డిసెంబరు 18

విజయవాడ రిక్షా కార్మికుల సమ్మెను బలపరుస్తూ ఈనెల ఆదివారం 21 వ తేదీ రాష్ట్రంలోని అన్ని పట్టణాలలోను రిక్షా కార్మికులు తోడి కార్మికులు, ప్రజల సహకారంతో ప్రదర్శనలు జరపాలని, హర్తాళు చేయాలని ఆంధ్రప్రదేశ్ సైకిల్ రిక్షాడ్రైవర్ల ఫెడరేషన్ అడ్‌హాక్ కమిటీ అధ్యక్షులు శ్రీ జి యస్ బాలాజీదాసుగారు ఒక ప్రకటన చేశారు.

నిడదవోలు రిక్షా డ్రైవర్ల సానుభూతి

నిడదవోలు, డిసెంబరు 17

కొవ్వూరు తాలూకా నిడదవోలు రిక్షా డ్రైవర్ల కమిటీ సమావేశం శ్రీ మస్తాన్‌బాషా అధ్యక్షతన ఈ నెల 15వ తేదీన జరిగింది.

విజయవాడ రిక్షా డ్రైవర్లకు సానుభూతి తెలుపుతూ కార్మికుల కోర్కెలను యథాజమానులు ఆమోదించాలని కోరుతూ తీర్మానించారు. సమ్మెనిధికి 58 రూపాయిలు ఈ రోజున మనియార్డరుద్వారా పంపారు.

నామమాత్రపు సిఫార్సులు

ఎన్ జి వో నాయకుని వ్యాఖ్య

హైదరాబాదు, డిసెంబరు 18

వేతనాలసంఘంవారి సిఫార్సులు నామమాత్రంగానే, వాస్తవాతీతంగానే వున్నాయనిఎన్ జి వో సంఘ ప్రధాన కార్యదర్శి నేటిరాత్రి ఒక ప్రకటనలోవ్యాఖ్యానించారు.

అట్టడుగు ఉద్యోగులైన చప్రాసీలు, లాయర్ డివిజన్ గుమస్తాలు లాంటివారికి కూడా ఈ సిఫార్సుల వల్ల తగినంత లాభం చేకూరడంలేదని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం చెబుతున్నట్లు ఈ కొత్త జీతాలవల్ల 4 కోట్ల చిల్లర అదనపు వ్యయమయేపక్షంలో ఉద్యోగికి దామాషాన 10 రూపాయల చొరం పెరగాలి. కాని యిప్పుడు మూడు నాలుగు రూపాయలకన్నా ఎక్కువ చొరం పెరగడంలేదు. అందుకని ప్రభుత్వం చెబుతున్నట్లు 4 కోట్లు ఖర్చుకాదు. కాగా ఈ నాలుగు కోట్లు ఎప్పుడో మనుగ్గందు కాగల ఖర్చు మాత్రమే అని ఆయన అన్నారు.

ఉద్యోగులపై పనిభారం పెంచారని ఆయన విమర్శించారు. (వి వి)

ఇండియన్ బ్యాంకు ఉద్యోగుల సమ్మె

మద్రాసు, డిసెంబరు 18

ఇండియన్ బ్యాంకు హెడ్డాఫీసులో జరుగుతున్న సమ్మె నగరంలోని బ్యాంకు బ్రాంచి కార్యాలయాలకు కూడా నేడు వ్యాపించింది.

28 బ్రాంచి ఆఫీసులకు చెందిన దాదాపు 800 ఉద్యోగులు నేడు పనిలోకి వెళ్ళలేదు.

ఆంధ్రలోని బ్యాంకు ఉద్యోగులపై శిక్షణాదార్యలను తీసుకొంటామంటూ జారీచేసిన నోటీసులను ఉపసంహరించు కోవడానికి మేనేజ్‌మెంటు నిరాకరించినందున అసమ్మతిని తెలుపుతూ నిన్నటి నుండి ఇండియన్ బ్యాంకు హెడ్డాఫీసులో సమ్మె జరుగుతున్నది.

విజయవాడలో వున్న ఇండియన్ బ్యాంకు రెండు బ్రాంచీలలోనూ నేడు సమ్మె జరిగింది.

హైదరాబాద్, సికింద్రాబాద్, అనకాపల్లి, భీమవరం, బ్రాడీపేట, గుడివాడ, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తెనాలి, విజయనగరంలలో కలిసి బ్రాంచీలలో కూడా నేడు సమ్మె జరిగినట్లు ఇక్కడికి వార్తలు అందాయి.

చైనా ప్రజా కమ్యూన్లను పటిష్ఠం చేయడానికి కమ్యూనిస్టుపార్టీ పిలుపు

పెకింగ్, డిసెంబరు 18

చైనాలో ప్రజాకమ్యూన్ల నిర్మాణోద్యమం ఇప్పుడు పట్టణాలకుకూడా వ్యాపించింది. కొన్ని చిన్న పట్టణాలలో అప్పుడే ప్రజా కమ్యూన్లను ఏర్పరిచారు.

అయితే పెద్ద పెద్ద పట్టణాలలో పేటి నిర్మాణాన్ని ప్రస్తుతానికి కొనసాగించడం కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ఒక తీర్మానం చేసింది. పదేళ్ల తరువాతలో కూడిన ఈ తీర్మానాన్ని ఈ రోజు రాత్రి పెకింగ్‌లో ప్రచురించారు. చైనాలోని కొంగరాళ్ళ విదేశ పత్రికా విలేఖరులకు కూడా ఈ తీర్మానాన్ని అందజేసింది. దీనిలో ఈ విషయ విషయాలున్నాయి.

ప్రజా కమ్యూన్లు అత్యంత చారిత్రక ప్రాధాన్యం కలవి. ఈలోగా ఆయా నగరాల్లో ప్రజా కమ్యూన్ల నిర్మాణానికి అవసరమయిన సన్నాహాలను చేస్తుంటారు.

పల్లెప్రాంతాల్లోకన్నా పట్టణాల్లో ప్రజాకమ్యూన్ల నిర్మాణానికి అవసరమయినవి చాలా ఉంటాయి. అందు చేత పట్టణాల్లో పెద్దఎత్తున పేటిని నిర్మించడం విషయంలో తొందర కూడదు.

26 వేల ప్రజా కమ్యూన్లు

చైనా పల్లెపట్టున ఇప్పటికే 26 వేల ప్రజా కమ్యూన్లు ఏర్పడ్డాయి. వీటిని అభివృద్ధి చేయాలి. వాటినిర్వహణలో ఏవైనా లోపాలుంటే సరిచేయాలి.

ప్రజాకమ్యూన్లల్లో చేరుతున్న రైతుల వ్యక్తిగత శ్రేయస్సును గురించి ఇంకా ఎక్కువ శ్రద్ధచూపాలి.

ప్రతి ఒక్కరికీ నిద్రకు ఎనిమిది గంటలూ, భోజనానికీ విశ్రాంతికీ మరొక గంటలు గంటలకు తక్కువ కాకుండా చూడాలి. ప్రతి ఒక్కరికీ ఎనిమిది గంటలు పని మాత్రమే ఉండాలి. రెండు గంటలు చదువుకోవడానికి ఉండాలి.

కమ్యూన్ భోజనశాలలు, శిశు సంరక్షణాలయాలూ, చాలా పరిశుభ్రంగా ఉండాలి. తలిదండ్రులకు తమ బిడ్డలను ఎప్పుడు కావాలంటే అప్పుడు ఇళ్ళకు తీసుకుపోయే అవకాశం ఉండాలి.

ఇళ్ళను కట్టడంలో ప్రతి కుటుంబానికి చెందిన స్త్రీలు, పురుషులు, ముసలివారూ, పిల్లలూ అంతా కలిసే ఉండేందుకు వీలుగా కట్టాలి.

కమ్యూన్ నాయకత్వ విషయంలో నిర్బంధించకూడదు. ఓటింగులో నచ్చజెప్పడంద్వారానే అందరికీ అనుకూలంగా వుండాలి.

గ్రామీణవర్గ వ్యతిరేకులు ఎవరైనా కాయకత్వం స్థానాల్లోకి జొరబడి

(మిగతా 2 వ పేజీ)

ఆటం దీపం

రష్యాలో తయారు

మాస్కో, డిసెంబరు 17

సోవియట్ శాస్త్రజ్ఞులు అణుశక్తి దీపాన్నొకదానిని తయారు చేశారు. ఇది పది సంవత్సరాలపాటు వెలుగుతుంది.

ఈ దీపంలో ఒక ప్లాస్టిక్ బల్బు ఉంటుంది. స్వయం ప్రకాశకమయిన పదార్థం పూత దీనిలోపల ఉంటుంది. క్రిప్టన్-85 అనే ఒక గ్యాసు లోపల దీనిని నింపారు. ఆ గ్యాసుకు కలిగే రేడియో ధార్మికశక్తి ఈ పదార్థాన్ని మెరిసేలా చేస్తుంది. దానితో బాగా వెలుతురొస్తుంది.

అయితే - ఒకసారి వెలిగిన తరువాత దీనిని ఆర్పేపద్ధతి ఇంకనరకు దొరకలేదు. (టాస్)

వచ్చేఏడాది చైనాలో ధాన్యం పంట 15 కోట్ల టన్నులు పెంచడానికి నిర్ణయం

పెకింగ్, డిసెంబరు 18

చైనాలో పారిశ్రామిక వ్యవసాయ రంగాలలో ఉత్పత్తి నిరుడకన్నా నూటికి 70 శాతంలు పెరిగిందని చైనా కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశానంతరం నిన్న వెలువడిన ప్రకటనలో తెలిపారు. వచ్చే సంవత్సరం ధాన్యం పంటను 15 కోట్ల టన్నులు పెంచాలని కూడా నిర్ణయించారు.

ఈ ప్రకటనలో ఈ విధంగా అంశాలున్నవి.

1958 లో ప్రభుత్వ రాబడి 1,400 కోట్ల యువాన్లు (సుమారు 200 కోట్ల పౌనులు) పెరుగుతుంది.

1958 లో భారీ పరిశ్రమల నిర్మాణానికి పెట్టుబడి 2,200 కోట్ల యువాన్లకు పైబడి ఉంటుంది. ఇది మొదటి పంచవర్ష ప్రణాళిక దశలో పెట్టిన మొత్తం పెట్టుబడిలో ఇంచుమించు సగం.

1959 వ సంవత్సరానికి ఉత్పత్తి లక్ష్యాలను ఇలా నిర్ణయించారు.

ఉక్కు ఉత్పత్తి ప్రస్తుతం ఒక కోటి పదిలక్షల టన్నులు దీనిని ఒక కోటి 80 లక్షల టన్నులకు పెంచాలి.

బొగ్గు ఉత్పత్తి ప్రస్తుతం 27 కోట్ల టన్నులు 33 కోట్ల టన్నులకు పెంచాలి.

ధాన్యం ఉత్పత్తి ప్రస్తుతం 37 కోట్ల యూనైలక్షల టన్నులు దీనిని వచ్చే ఏడాది 52 కోట్ల యూనైలక్షల టన్నులకు పెంచాలి.

పత్తి ప్రస్తుత ఉత్పత్తి 38 లక్షల యూనైలు టన్నులు యూనైలక్షల టన్నులకు పెంచాలి.

చైనా కమ్యూనిస్టుపార్టీ ప్రకటనలో ఇంకా ఇలా ఉంది.

సామ్రాజ్యవాద శిబిరం అంతర్గత వైరుధ్యాలతో తూట్లుపడిఉంది. అది క్రమక్రమంగా శిథిలమై పోయేదశ ప్రారంభమయింది. ఈ దశ పూర్తి కావడానికి చాలకాలం పట్టవచ్చును కాని, అది తప్పనిసరిగా జరిగేదే.

ప్రపంచమంతటా శాంతి, స్వాతంత్ర్యాలకై పోరాటం నిరుపమాన విజయాలు సాధించింది.

ఫ్రాన్స్‌లోనూ, మరికొన్ని దేశాల్లోనూ ఇటీవల కొన్ని తిరుగుబాటులు జరిగాయి. వీటిని అభివృద్ధి నిరోధక వర్గాల బలాధిక్యతకు నిదర్శనాలుగా పరిగణించరాదు. అలా కాక, అవి ఆ వర్గాల క్షీణదశకూ, బలహీనతకూ మాత్రమే నిదర్శనాలు.

తైవాన్‌ని పట్టుకొని ప్రేలాడ్డ పల్లె అమెరికా సామ్రాజ్యవాదులకు లాభం ఏమీ లేదు. తైవాన్ నుండి అమెరికావాడు తమంతట తానుగా వైదొలగకపోతే, చైనావాడి గడ్డ ప్రజలూ, తైవాన్‌లోని చైనా ప్రజలూ ఏకమై వారిని తరిమి కొట్ట కలరోజు త్వరలోనే రాగలదు.

త్వరలో మికోయాన్ అమెరికా సందర్శన

సోవియట్ సూచనకు అమెరికా సమ్మతి

వాషింగ్టన్, డిసెంబరు 18

సోవియట్ ఉపప్రధాని, విదేశ వర్తక వ్యవహారాల నిపుణుడూ అయిన అనస్తాస్ మికోయాన్‌ని జనవరిలో అమెరికా పంపడానికి తాము నిశ్చయించుకున్నామని సోవియట్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి నిన్న నోట ప్రతిపాదన పంపింది. అమెరికా ప్రభుత్వం ఇందుకు అంగీకరించిందని అమెరికా విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

అనస్తాస్ మికోయాన్ జనవరిలో రెండువారాలు అమెరికాలో ఉండేందుకు అమెరికా ప్రభుత్వం సమ్మతించిందని యీ ప్రకటనలో తెలిపారు. ఇందుకు కారణమైన పరిస్థితులను మాస్కోలోని అమెరికా రాయబారి మికోయాన్‌కి అందజేస్తాడని కూడా ఈ ప్రకటనలో వివరించారు.

వేరుశనగ, పత్తి పంటలపై వాణిజ్య పన్ను రద్దు

కాంగ్రెసు శాసనసభాపార్టీలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

("విశాలాంధ్ర" విలేఖరి)

హైదరాబాద్, డిసెంబరు 19

వేరుశనగ, పత్తి పంటలపై వాణిజ్య పన్నును రద్దు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నిన్నరాత్రి కాంగ్రెసు శాసనసభాపార్టీ సమావేశంలో మాట్లాడుతూ వెల్లడించినట్లు తెలుస్తోంది.

కంచాయితీ సమితుల బిల్లుపై ఉభయసభలలోని కాంగ్రెసు పార్టీ సభ్యులు తీవ్రమైన విమర్శల దృష్ట్యా, రాజీ ప్రతిపాదనలు కూడి నిమిత్తం నిన్నరాత్రి కాంగ్రెసు శాసనసభా పార్టీ సమావేశంలో ఒక ఉపసంఘాన్ని నియమించారు. ఈ ఉపసంఘం సభ్యులు పేర్లు ఇవి.

బి బి రాజు, కిల్లారి సుబ్బారావు, ఎమ్ వెంకటరత్నం, జి బ్రహ్మయ్య, ఎ బాపిరెడ్డి, డాక్టరు ఎమ్ లక్ష్మీనరసయ్య, ఎన్ రామచంద్రారెడ్డి, పి రంగారెడ్డి.

కంచాయితీ సమితుల బిల్లుపై కాంగ్రెసు శాసనసభ్యులు చేసిన తీవ్ర విమర్శల దృష్ట్యా ఈ ఉపసంఘాన్ని నియమించక తప్పలేదని తెలుస్తోంది. (వి వి)

కేరళకు ధాన్యం సప్లయికి ఆంధ్ర ప్రభుత్వం సంసిద్ధత

— కేరళ మంత్రి శ్రీ జార్జి ప్రకటన

తిరువనంతపురం, డిసెంబరు 18

కేంద్రం అంగీకరించితే కేరళకు అవసరమైన ఆహారధాన్యాలను సరఫరా చేయడానికి ఆంధ్ర ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదని నేడిక్కడ కేరళ ఆహారమంత్రి శ్రీ కె సి జార్జి పత్రికలవారికి తెలియజేశారు.

శ్రీ జార్జి హైదరాబాద్‌లో ఆంధ్ర మంత్రివర్గంతో సంప్రతించి వచ్చారు.

ఆంధ్ర ముఖ్యమంత్రితోనూ, ఆంధ్ర ఆహారమంత్రితోనూ కలసి ఈనెల 9వ తేదీన తాను ఢిల్లీ వెళ్ళి కేంద్రప్రభుత్వంతో ఈ విషయమై చర్చించదలచానని శ్రీ జార్జి చెప్పారు.

కేరళకు ఆంధ్ర ధాన్యాన్ని సరఫరా చేసే విషయంలో ఒక రకమైన శాశ్వతమైన ఏర్పాటును కుదుర్చుకోవడానికి కేంద్ర ఆహార మంత్రితో తాను సమావేశములు జరపనున్నట్లు ఆయన తెలిపారు.

ఆంధ్రప్రభుత్వం కూడ కేరళకు ఎంతో సహాయకారిగా వున్నారని శ్రీ జార్జి తెలిపారు. కాని ద్వారానే ఆంధ్రలోని మిల్లర్లు ఐస్తా 37-50 చొప్పున 15 వేల టన్నుల బియ్యాన్ని కేరళకు అమ్మడానికి అంగీకరించారని చెప్పారు. గత మాసంలో ఆంధ్ర నుండి కొన్ని అయిదువేల టన్నుల బియ్యం కేరళకు చేరిందనీ, వచ్చే కాలాన్నుండి దానిని కూడ డిపోల ద్వారా అమ్మించ నిశ్చయించామని శ్రీ జార్జి తెలిపారు.

విశాలాంధ్ర

శనివారం 20-12-58

శకమానమార్గశిరం 29 1880

హర్షణీయం

ఆంధ్ర ప్రదేశ్ వేతనాల సంఘం ప్రభుత్వోద్యోగుల జీతాలను మరొక రు 4 కోట్ల మేరకు పెంచడానికి సిఫారసు చేయడం, ఆ సిఫార్సులను యీ సంవత్సరం డిసెంబరు 31వ తేదీనుండి అమలు జరపడానికి ప్రభుత్వం ఆమోదించడం హర్షణీయం

నూతన వేతనాలు అందరికీ సంతృప్తి కలిగించేవీ పెగిన ధరలకు అనుగుణమైనవీ కాకపోవచ్చు కాని ప్రదేశ్ ప్రభుత్వానికుగల పరిమితులనూ, ప్రభుత్వోద్యోగుల జీతాలు పెరిగిన మేరకు ఆ భారాన్ని యితరులపై మోపవలసిన అవసరాన్నీ యీ సందర్భంలో గమనించకతప్పదు

న్యాయంగా కొన్ని తరగతుల ప్రభుత్వోద్యోగులకు - ముఖ్యంగా అట్టడుగు జీతాలు పొందుతున్న జవాన్లు, ఉపాధ్యాయులు మొదలైనవారికి - యింకొక్కచో జీతాలను వేతనాల సంఘం సిఫార్సు చేసి వుండవచ్చు కాని వారికి న్యాయమని తోచినది వారు నిర్ణయిస్తే ఉన్న అవకాశాలు తక్కువనే విషయం ప్రభుత్వం అనేక సందర్భాల్లో విచక్షణా రహితంగా కోతలు పెట్టే ప్రమాదం ఆ వైఖరివల్ల కలిగే అలాగాక ఉన్న పరిస్థితిని సాధ్యమైనంతవరకు మెరుగుపరిచే సూచన లిచ్చి ఆ సూచనను ప్రభుత్వంచే ఆమోదింపచేయడానికి వేతనాల సంఘం కృషి కల్పించినట్లు స్పష్టం అందుకు ఏకగ్రీవంగా ప్రయత్నించిన వేతనాల సంఘ సభ్యులు అభినందనీయులు.

గతంలో చాలావరకు తెలంగాణా ఉద్యోగుల జీతాలు ఆంధ్రలోని ఉద్యోగుల జీతాలతో పోల్చితే హెచ్చుగా వుండేవి ఇప్పుడా వ్యత్యాసం పోవడానికి మార్గ మేర్పడ్డది ఇదివరకు తెలంగాణాలో గ్రేడులతో ప్రారంభం కాకపోయినా చివరి దశలో గ్రేడులతో ప్రారంభం కావడం వల్ల ఆంధ్రలోని ఉద్యోగులు జీతాలు పెరిగి సామాన్యులు అనేక యిబ్బందులు పడుతున్నారు అదనపు ఆదాయం వచ్చే మార్గాలను ప్రభుత్వం చూపనలేకపోతోంది తక్కువ ఆదాయాలు వచ్చే సామాన్య ప్రజలపై ఇప్పటికే పడిన పన్నులభారం కొంత తగ్గవచ్చు వుండగా అదనపు భారాన్ని వారిపైకి నెట్టే ప్రయత్నాలు మాత్రం ఆమోదకరం కాజాలవు ఈ రీత్యా ఆంధ్రప్రాంతంలో బస్సు ప్రయాణీకులపై అదనపు పన్ను వేయాలనే వేతనాల సంఘం సూచన ప్రభుత్వం తిరస్కరించాలి. రెండెకరాల మాగాణి గాని, అంతకు సరిపడిన మెట్టభూమి గాని మించి భూ వసతి కలిగిన వారిపై గ్రేడెడ్ పద్ధతిని ఒక కోటి రూపాయలు ఎక్కువ పన్ను వసూలు చేయాలనే సూచనను కూడా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలి ఆ పైబడిన భూ వసతి గలవారిలో సహితం సామాన్య రైతులు కుటుంబ పోషణకు యిబ్బంది పడుతున్నారని గుర్తించాలి అట్టి వారిపై అదనపుభారం పడకుండా భూస్వాములపైనే ఆ భారాన్ని మోపాలి ప్రభుత్వోద్యోగుల జీతాలను కొంతమేరకు పెంచినందుకు ఒకవైపు సంతోషించినా మరోవైపు ఆ భారాన్ని భరించలేనివారి మీద మోపకుండా చిన్నతనాత్రం అటువంటి ప్రయత్నాలు ప్రజామోదం పొందజాలవు అందుకు వ్యతిరేకత తప్పదు

డెల్టా జిల్లాల్లో మురుగు పారుదల పన్ను

హైదరాబాద్, డిసెంబరు 17

కృష్ణాగోదావరీ డెల్టా జిల్లాల్లో మురుగునీటి పారుదల పథకాలకు కొత్తగా పన్ను విధించాలని యోచిస్తున్నామని అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు నేడు ఆంధ్ర శాసనసభలో తెలియజేశారు

1958 59 సప్లిమెంటరీ డిమాండ్లను గురించిన చర్చకు సమాధానం చెబుతూ యీ విషయం తెలిపారు

రిత్యా కేంద్రప్రభుత్వోద్యోగుల జీతాల స్థాయికి సరిపోయిన స్కేళ్లను వేతనాల సంఘం సిఫార్సు చేయలేకపోయింది అయితే యింకా ఎక్కువ ఆర్థిక సహాయాన్ని యిచ్చి రాష్ట్ర ఉద్యోగుల జీతాల స్థాయిని కూడా కేంద్ర ఉద్యోగుల స్థాయికి పెంచేందుకు తోడ్పడాలని కేంద్రానికి వేతనాల సంఘం విజ్ఞప్తి చేసింది ఈ విషయాలన్నిటినీ దృష్టిలో పెట్టుకున్నప్పుడు వేతనాల సంఘ సిఫార్సులు ఆమోదయోగ్యమైనవని చెప్పకతప్పదు కాని రు 4 కోట్ల అదనపు భారాన్ని ఎవరిపై మోపనున్నారనే సమస్యకూడా యీ సందర్భంలో ప్రజను ఆందోళన పరచక తప్పదు

"తక్కువ జీతాలుగల ఉద్యోగులకు నివారణోపాయం కలిగించేందుకై వేతనాల సంఘ సిఫార్సులు అదనపు భారాన్ని భరించడానికి ప్రభుత్వం అంగీకరించిందనే ని ముఖ్య మంత్రి ప్రకటించారు పన్నులకు సంబంధించి వేతనాల సంఘం చేసిన సిఫార్సులనుకూడా తక్కువ ఆదాయాలు వచ్చే ప్రజలపై దృష్టిలో పెట్టుకుని పరిశీలించాలి

ఇప్పటికే పన్నుల భారాన్ని ప్రజలు భరించలేకుండా వున్నారు. జీవితావసర వస్తువుల ధరలు పెగి సామాన్యులు అనేక యిబ్బందులు పడుతున్నారు అదనపు ఆదాయం వచ్చే మార్గాలను ప్రభుత్వం చూపనలేకపోతోంది తక్కువ ఆదాయాలు వచ్చే సామాన్య ప్రజలపై ఇప్పటికే పడిన పన్నులభారం కొంత తగ్గవచ్చు వుండగా అదనపు భారాన్ని వారిపైకి నెట్టే ప్రయత్నాలు మాత్రం ఆమోదకరం కాజాలవు ఈ రీత్యా ఆంధ్రప్రాంతంలో బస్సు ప్రయాణీకులపై అదనపు పన్ను వేయాలనే వేతనాల సంఘం సూచన ప్రభుత్వం తిరస్కరించాలి. రెండెకరాల మాగాణి గాని, అంతకు సరిపడిన మెట్టభూమి గాని మించి భూ వసతి కలిగిన వారిపై గ్రేడెడ్ పద్ధతిని ఒక కోటి రూపాయలు ఎక్కువ పన్ను వసూలు చేయాలనే సూచనను కూడా ప్రభుత్వం జాగ్రత్తగా ఆలోచించాలి ఆ పైబడిన భూ వసతి గలవారిలో సహితం సామాన్య రైతులు కుటుంబ పోషణకు యిబ్బంది పడుతున్నారని గుర్తించాలి అట్టి వారిపై అదనపుభారం పడకుండా భూస్వాములపైనే ఆ భారాన్ని మోపాలి ప్రభుత్వోద్యోగుల జీతాలను కొంతమేరకు యిప్పుడు తిరిగి తరగతులలోకి తగ్గించడంకూడా గమనించవలసినది

మొత్తం మూడున్నర లక్షల మంది ప్రభుత్వోద్యోగులూ వేతనాలసంఘ సిఫార్సులు దాదాపు మూడులక్షల మందికి వర్తిస్తాయి అందులో అయిదారువేల మందికి మినహాయిస్తే మిగతావారందరికీ లోగడవచ్చే మొత్తం జీతభత్యాలకంటె యిప్పుడు కొద్దోగొప్పో హెచ్చు జీతాలు వస్తాయని అంచనాలు తెలుపుతున్నాయి ఇదివరకున్న జీతాల స్కేళ్ళ రీత్యాగాని, సీనియారిటీనిబట్టి గాని పాత స్కేళ్ళ మొత్తంగను కున్నవారు ఆ రేటునే పొందే అవకాశం వున్నది కనుక ఇప్పుడున్న స్థితికంటే ఎవరికీ నష్టమొచ్చే ప్రసక్తి లేదు

రాష్ట్రానికుగల వనరుల

ప్రభుత్వోద్యోగులకు కొత్త స్కేళ్లు

వేతనాల సంఘం నిర్ణయాలు

హైదరాబాద్, డిసెంబరు 18

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగులకు వేతనాల సంఘం సూచించిన స్కేళ్లు ఇవి

సెక్రటేరియట్ సూపరింటెండెంట్లు 200-10-310-15-400 (ప్రస్తుతపు స్కేళ్లు ఆంధ్ర) 200 20-400 (తెలంగాణా) 200 8½ 285-18 350) అప్పర్ డివిజన్ గుమాస్తాలు 110-5-140-7½-20 (ప్రస్తుతపు స్కేళ్ళు (ఆంధ్ర) 90-170, (తెలంగాణాలో రెండు గ్రేడులు) 105-200, 105-170

లోయర్ డివిజన్ గుమాస్తాలు 50-3-92-4-120 (ప్రస్తుతపు స్కేళ్ళు (ఆంధ్ర), 51-10 (తెలంగాణాలో రెండు గ్రేడులు) 65-120, 50-105

టైపిస్టులు 100-5-140-7½-20

టైపిస్టులు 50-3-92-4-120

హెడ్ క్వార్టర్సులోని వివిధశాఖల అధికారుల కార్యాలయాలలోని జూనియర్ స్కేళ్ళు సూపరింటెండెంట్లు 150-7½-10 3-30, అప్పర్ డివిజన్ గుమాస్తాలు 90 4 110 5-150-7½ 18 లోయర్ డివిజన్ గుమాస్తాలు 50 3 92 4 170, టైపిస్టులు గ్రేడు (అప్పర్ డివిజన్ గుమాస్తాల వలెనే) టైపిస్టులు (లోయర్ డివిజన్ గుమాస్తా వలెనే) ప్రస్తుతం టైపిస్టులకు (ప్రత్యేక వేతనంగా యిస్తున్న రు 11/- లను ఇకముందు కర్సులో వేతనంగా యివ్వాలి

లోయర్ సబార్డినేట్ సిబ్బందిలో ఉత్తీర్ణులై టైపోగ్రాఫర్లుగా పని చేస్తున్నవారు ఏ గ్రేడ్‌లో వున్నప్పటికీ, సబార్డినేట్ ప్రత్యేక వేతనం రూపంలో 15 రూపాయలు, హైయర్ సబార్డినేట్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి రు 25/- ల ప్రత్యేక వేతనం యివ్వవచ్చు అత్యుత్తర అప్పర్ కలు కల టైపోగ్రాఫర్లను మాత్రమే అప్పర్ డివిజన్‌లోకి ప్రమోట్ చేయాలి

జిల్లా కార్యాలయాలలో పని చేస్తున్న ఉద్యోగుల వేతనాలు ఇవి

సూపరింటెండెంట్లు సూపరింటెండెంట్లు 150-7½-210-10 250, అప్పర్ డివిజన్ గుమాస్తాలు 90 4 110-5-50, లోయర్ డివిజన్ గుమాస్తాలు, 50 3-93-4-120

హెడ్ క్వార్టర్సులో పనిచేస్తున్న ఉద్యోగులకు, జిల్లా కార్యాలయాలలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇప్పటిలాగా వేతనాలలో తేడా వుండవలసిందేనని వేతనాల సంఘం అభిప్రాయపడింది.

బంట్రోతులు, తదితర క్రింది తరగతి ఉద్యోగులకు ఈ క్రింది స్కేళ్ళు నిర్ణయించాలని వేతనాల సంఘం సిఫారసు చేసింది.

బంట్రోతులు, మాలీల స్కేలు 25-1-40, అటెండర్లు, జమేదార్లు, దఫేదార్లు, 30 1-4 మరాఠాలు డ్రైవర్లు, తదితరులు 41 2 65, ట్రాక్టరు డ్రైవర్లు, బుల్‌డోజర్ డ్రైవర్లు 50 2 64 3 85

మంత్రుల కారులను నడిపే డ్రైవర్లకు వెలకు రు 25 అలవెన్సు యివ్వాలి

మంత్రులకు కర్సులో అసిస్టెంటులుగా పనిచేస్తున్నవారికి కూడా చెందిన గ్రేడ్ స్కేలుతో పాటు అదనంగా రు. 40 ప్రత్యేక వేతనంగా యివ్వాలి

రిజిస్ట్రేషన్, స్టాంపులకు సంబంధించిన పోస్టులను సూపరింటెండెంట్ల శ్రేణిలో చేర్చారు లోయర్ డివిజన్ గుమాస్తాగా నియమించబడిన గ్రాడ్యుయేట్ ప్రారంభ మూల వేతనం రు 62 అంగా నిర్ణయించాలి అలాగే కాపర్స్ డిస్టిలేషన్సులో ఉత్తీర్ణులైనవారి ప్రారంభ మూల వేతనం రు 56 అంగా నిర్ణయించాలి

పోలీసు కానిస్టేబుల్స్ 30-1-50, హెడ్ కానిస్టేబుల్స్ 41 2 65, సబ్‌ఇన్‌స్పెక్టరు 90 4 110 5 150-7½ 18), ఇన్‌స్పెక్టరు 180 7 210-10-300, డి ఎస్ పి 250 10 300-20-500

ఉపాధ్యాయులు

హాయ్యరు గ్రేడు 30 1-41-2 60, సెకండరీ గ్రేడ్ 45-2 55-3-100 4 120, పట్టభద్రులు 90 4 110 5-155 7½ 200

కాలేజీలెక్చరర్లు 250-10 300-20 500 అసిస్టెంటు లెక్చరర్లు 150-7½ 310 10 290, పండితులు 100-5-140-7½ 200, ట్యూటర్స్, డిమాన్‌స్ట్రేటర్లు 90-4 110-5-150-7½ 180, ఫిజికల్ డైరెక్టర్లు (పెంపిటి గ్రేడ్) 150 7½ 210-10-280, కెండో గ్రేడు 100 5-140-7½ 210

ఇళ్ళ అద్దె అలవెన్సును కరువు భత్యంలో కలపవేయబడినట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు

ఈ క్రింది సభ్యులతో కూడిన వేతనాల సంఘాన్ని రాష్ట్రప్రభుత్వం గత జూలై మాసంలో నియమించింది

ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి (అధ్యక్షులు) ప్రణాళిక మంత్రి శ్రీ వి బి రాజు, ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్య, శాసన సభ్యుడు శ్రీ ఏ వి భాస్కరరావు, ఆరోగ్య, స్థానిక సంస్థల శాఖ కార్యదర్శి శ్రీ ఎస్ ఎల్ గుప్తా, ఆర్థిక శాఖ సహాయ కార్యదర్శి శ్రీ ఎ ఎల్ శాంతారావు (కార్యదర్శి)

వేతనాల సంఘం సూచించిన పన్నులు

[విశాలాంధ్ర విలేఖరి]

హైదరాబాద్, డిసెంబరు 18

ప్రభుత్వోద్యోగులకు వేతనాలను పెంచినందువల్ల ఖర్చులయ్యే అదనపు మొత్తాన్ని ఈ క్రింది అదనపు పన్నుల ద్వారా రాబట్టాలని వేతనాల నిర్ణయసంఘం తన నివేదికలో సూచించింది

కొండెకరాల మాగాణిగాని లేక, తత్తుల్యమైన మెట్టగాని కల్గివున్న భూఖామందులను మినహాయించి, మిగతా భూఖామందులందరి పైన గ్రేడెడ్ స్కేలుపై పెన్సు విధించాలి మెట్ట భూములపై ప్రాథమిక శిస్తు ఎకరానికి రూపాయికి తక్కువ కాకుండా విధించాలి భూములపై విధిస్తున్న అన్ని రకాల పన్నులను హేతుబద్ధంగా మార్చులజేసి, కనీసం సాలీనా కోటిరూపాయల అదనపు రాబడి వచ్చేటట్టు చూడాలి

2 ఆంధ్ర ప్రాంతంలో బస్సు ప్రయాణీకుల టిక్కెట్లపై మైలు కి కి రేయాపైసలుగా నిర్ణయించి, దాని ద్వారా కల్గే అదనపు రాబడినంతా ప్రభుత్వానికే చెందేటట్లు చూడాలి (ఈ విషయంలో శ్రీ సుందరయ్యగారు తమ అభిప్రాయాన్ని రిజర్వు చేసుకొన్నారు)

3 సినిమాల రవాణాపై సర్చార్జీ వేటును పెంచాలి అయితే లారీ యజమానులు ఈ అదనపు సర్చార్జీని ప్రజల నెత్తిన రుద్దకుండా చూడాలి

4 కాంట్రాక్టర్లు ప్రయివేటు వ్యక్తులలోగానీ, ప్రభుత్వంలోగానీ జరుపుకొనే కంట్రాక్టులన్నిటిపై స్టాంపు పత్రాలపై రిజిస్ట్రేషన్ చేయించాలి ఈ రిజిస్ట్రేషను ఫీజు గ్రేడెడ్ స్కేలుపై వసూలు చేయాలి

5 పిడ్బ్లుడి, ఎక్సైజ్, తదితర కాంట్రాక్టర్లు ప్రతి సంవత్సరం రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించే పద్ధతి ఏర్పాటు చేయాలి.

6 పట్టణ ప్రాంతాలలోని వ్యవసాయపు భూములను వ్యవసాయేతర పనులకు వినియోగిస్తే, వాటిపై ప్రత్యేక పన్ను విధించాలి

7 కడ్డీ వ్యాపారుల వద్ద నుంచి గ్రేడెడ్ స్కేలుపై లైసెన్సు ఫీజు వసూలు చేయాలి

ప్రయివేట్ కంపెనీల్లో రిటైర్డు ప్రభుత్వ ఉద్యోగుల ప్రవేశం

లోక్‌సభలో నిశిత విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 17

రైల్వేలు మొదలుగాగల ముఖ్యమైన ప్రభుత్వ సర్వీసులలో పనిచేసిన ఉన్నతోద్యోగుల ప్రభుత్వ సర్వీసు నుండి రిటైర్ అయిన తరువాత రెండేండ్లవరకూ ప్రభుత్వం అనుమతి లేకుండా ప్రయివేటు కంపెనీలలో ఉద్యోగులుగా చేరరాదని ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించినదని వేతనవ్యవహారాల మంత్రి పండితపంత్ నేడు లోక్‌సభలో తెలియజేశారు

రిటైర్డు ప్రభుత్వ ఉన్నతోద్యోగులు ప్రయివేటు కంపెనీలలో చేరి, తమకు అంతకు ముందుగల పలుకుబడిని దుర్వినియోగపరుస్తున్న విషయంపై నేడు లోక్‌సభలో రెండున్నర గంటలపాటు చర్చ జరిగిన సందర్భంలో పండిత పంత్ పై విషయాన్ని తెలియజేశారు

రైల్వేబోర్డు మాజీ అధ్యక్షులు శ్రీ శాసి బర్వార్ బ్రిటిష్ కంపెనీ అయిన బర్న్ అండ్ కంపెనీలోనూ, రైల్వేబోర్డులోని ఇతర సభ్యులు మరికొన్ని కంపెనీలలోనూ చేరి ప్రభుత్వం పద్దతులకు విరుద్ధమైన కంట్రాక్టులను సంపాదించే విషయమై వివిధ రాజకీయపార్టీలకు చెందిన సభ్యులు ఫిర్యాదు చేసిన మీదట ఈ చర్చకు స్వీకారం అంగీకరించారు

చర్చసందర్భంలో కాంగ్రెసు కమ్యూనిస్టు, సోషలిస్టు సభ్యులు మాట్లాడుతూ ఆ ఉద్యోగులు ప్రభుత్వంలో వున్నప్పుడే ఆ కంపెనీలకు ప్రత్యేక సదుపాయాలను కలుగచేసి రిటైర్ అయినా తరువాత ఉద్యోగాలను యిచ్చే విషయమై వొప్పందాలను తమ తమ్ముళ్ళకు కుదుర్చుకొన్నారని ఆరోపించారు

ఆ కంపెనీలకు సహాయం చేయడం ద్వారా తమ బంధువులకు ఆ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చేటట్లు చేసుకొంటున్నారని కూడా విమర్శించారు

తాము ఉద్యోగంలో వున్నప్పుడు ఏ కంపెనీలతో వ్యవహరించారో ఆ కంపెనీలలోనే వారు ప్రభుత్వ సర్వీసునుండి రిటైర్ అయిన తరువాత చేరకుండా ప్రభుత్వం కట్టుదిట్టం చేయాలని సభ్యులంతా కోరారు

బెంగుళూరు ఖూనీకేసు ముద్దాయిల పురితీత

బెంగుళూరు, డిసెంబరు 18

బెంగుళూరు ఖూనీకేసులో మరణశిక్ష విధించబడిన కృష్ణ, మునుస్వామి, గోవిందరెడ్డిగార్లను ఈరోజు ఉదయం బెంగుళూరు సెంట్రల్ జైలులో పురితీశారు

బెంగుళూరు న్యాయవాది జేబురాజు శ్రీనివాస అయ్యంగార్ అయన కుటుంబానికి చెందిన మరొక అందమైన కుర్రవాడు 1956 జూన్‌లో ఈ మూడ్గురు ఖూనీ చేసినట్లు కోర్టు తీర్పు యిచ్చిన విషయం పాఠకులకు విదితమే

1948 తరువాత ఈ జైలులో పురితీయడం ఇదే మొదటి మరణ శిక్ష

1958 అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక విషయక దర్శిని

సోవియట్ ప్రచురణ

మాస్కో, డిసెంబరు 16

సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తుకు చెందిన ప్రపంచ ఆర్థిక, "అంతర్జాతీయ సంబంధాల శాఖవారు అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక విషయక దర్శిని 1958"ని తయారుచేశారు అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక రంగాల్లో ఈ సంవత్సరం ప్రత్యక్షమయిన ముఖ్య పోకడలనూ, ప్రధాన పరిణామాలనూ ఈ కొత్త గ్రంథంలో వివరించారు

సోవియట్, నవచైనా, ఆల్బేనియా, బల్గేరియా, తూర్పు జర్మనీ, మంగోలియా, పోలెండు, రుమేనియా జెకోస్లోవేకియా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, జపాను, భారత, ఇండోనేషియా మొదలైన దేశాలను గురించి వ్యాసాలూ, సమీక్షలూ ఇందులో ఉన్నాయి

అంతర్జాతీయ సమస్యలలోని వివిధ అంశాలను గురించి ప్రత్యేక వ్యాసాలూ, వివిధదేశాల ఆర్థిక, ఆంతరంగిక, విదేశ విధానాలను గురించి వ్యాసాలూ, రాజకీయ, ఆర్థిక, సైనిక తదితర అంతర్జాతీయ సంస్థలనుగురించిన భోగట్టా మొదలయిన అనేక ముఖ్యాంశాలు ఇందులో ఉన్నవి (టాస్)

చైనా ప్రజాకమ్యూన్లు

(1 వ పేజీ తరువాయి)

ఉన్నట్లయితే వాటిని, పనిపాట్లలో తప్పనిసరి పద్ధతులను అనుసరిస్తూ ఎన్నటికీ వాటిని, సవరించుకోవడంకూడా ఉండేవారిని, తొలగించేందుకు ప్రజల్ని సమీకరించాలి

సృజనాత్మక ఉత్సాహం పెంపొందించేందుకు వేతనాలనేవి అవసరం ప్రతి కమ్యూనూ స్వయంపోషకంగా ఉండడమే కాకుండా, అదనంగా వేతనాలనేవి సరుకులరూపంగా కొంత ఉత్పత్తి చేయాలి ఈ విధంగా తన్చిన డబ్బుతో కమ్యూన్ సభ్యుల వేతనాలు పెంచడమే, వారి అవసరాలను ఇంకా ఎక్కువగా తీర్చగలుగడమూ సాధ్యపడుతుంది

ఇళ్ళూ, బట్టలూ, కుర్చీలూ కాకుండా సామాన్లూ, బ్యాంకు అకౌంట్లు, మొదలయిన వాటిన్నిటినీ కూడా కమ్యూన్ పరం చేయకూడదని ఉద్యమం ఎవరికైనా ఉంటుంటే, అలా టి భయాలను పూర్తిగా తొలగించాలి

కమ్యూన్లు సమకూర్చిన్న నిర్మాణం చాలా అంతకు లక్ష్య సాధన కొందరనుకుంటూన్నంత దిగ్భ్రాంతిలోనూ లేదు, అది అంతకు మించి కాదు అని ప్రధాని విషయాన్ని అందరూ గుర్తించాలి ఈ విషయ లోతొందరపాటు తగదని ఈ తీర్మానం హెచ్చరించింది

ప్రజా కమ్యూన్ విషయమై ఈ తీర్మానాన్ని చేసిన కేంద్ర కమిటీ సమావేశం పూచాంగ్‌లో సదస్సు 28 నుండి డిసెంబరు పదవ తేదీవరకు జరిగింది మావో అధ్యక్షతకింద జరిగిన ఈ సమావేశంలో 61 మంది సభ్యులు పాల్గొన్నారు రివల్టిన్ అధ్యక్ష పదవినుండి మావో విరమించడం గురించిన తీర్మానం కూడా ఈ సమావేశంలోనే జరిగింది.

మావో పదవీ విరమణ నిర్ణయం గురించి మరికొన్ని వివరాలు

మావో పదవీ విరమణ నిర్ణయాన్ని అధికారరీత్యా నిన్న విదేశాంగమంత్రి చెన్-యి విశేషరాయబారులకు తెలియజేయడానికి కొన్ని రోజులు ముందుగానే, వైశ్య ప్రజలకు దానిని వివరించడం ప్రారంభ మయింది.

ఈ నిర్ణయం గురించి వివరాలే ప్రజల్లో మొదట విన్నులూ, తరువాత వ్యక్త మయాయనీ, అయితే మావో భవిష్యత్ కార్యక్రమం గురించి వివరించిన మీదట అవి తొలగిపోయి తిరిగి ఉత్సాహం ప్రస్ఫుటమయిందనీ చెన్-యీ, విశేష రాయబారుల సమావేశంలో చెప్పినట్లు తెలుస్తూంది

ఏవో నిధానాలు విఫలమైనందువలనే మావో విరమించుకుంటున్నారన్న వ్యాఖ్యానాలను చెన్-యీ ఆ సమావేశంలో పూర్తిగా ఖండించారు

గత జనవరిలోనే భారత రాయబారికి మావో చెప్పారట

ఈ నిర్ణయం నేడు హఠాత్తుగా జరిగినదేమీకాదనీ, తాను అధ్యక్ష పదవినుండి విరమించుకోవాలను కుంటున్నానని గత జనవరిలోనే మావో భారత రాయబారికి తెలియజేశారనీ కూడా చెన్ యీ ఈ సమావేశంలో వెల్లడి చేశారు ఆగస్టులో కృశ్చేవ్ పెకింగ్ వచ్చినప్పుడు ఆయనకు కూడా మావో తన ఉద్దేశాన్ని ఎరుక పరిచారన్నారు

బోధన్‌లో న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ

నెలకొల్పే ఆలోచన కేంద్రప్రభుత్వానికి గలదట

న్యూఢిల్లీ, డిసెంబరు 18

ఆంధ్రలోని బోధన్‌లో పబ్లిక్ రంగంలో ఒక న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీని నెలకొల్పాలనే ప్రతిపాదన ఒకటి ప్రభుత్వ ఆలోచనలో గలదని నేడు రాజ్యసభలో శ్రీమతి సీతా యుగ్ధవీర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా పరిశ్రమల మంత్రి శ్రీ మనుభాయి షా తెలిపారు

ప్రస్తుతం భారత దేశంలో ఒక్క ఒక్క న్యూస్‌ప్రింట్ ఫ్యాక్టరీ 'నేపా' గలదనీ, అది యేడాదికి ఇరవై - ఇరవై అయిదువేల టన్నుల న్యూస్ ప్రింట్ తయారూ సరఫరా చేయగలదు తున్నదని మంత్రి శ్రీ షా చెప్పారు మన దేశానికి యేడాదికి దాదాపు 85 వేల టన్నుల న్యూస్‌ప్రింట్ అవసరమనీ, అందువలన సాధ్యమైతే రెండు మూడు ఫ్యాక్టరీలను స్థాపించాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి గలదని ఆయనన్నారు

కమ్యూనిటీ ప్రాజెక్టుల అవకతవకలు

ఆ మంత్రిత్వశాఖ నివేదికపై రాజ్యసభలో శ్రీవీరమాచనేని ప్రసాదరావునిశిత విమర్శ

న్యూఢిల్లీ, డిసెంబరు 18

కమ్యూనిటీ ప్రాజెక్టులు గత ఆరు సంవత్సరాల కాలంలో ఎలాంటి నిర్దిష్టమైన ఫలితాలను సాధించలేకపోయినాయని నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వీరమాచనేని ప్రసాదరావుగారు నిశితంగా విమర్శించారు

అవి ప్రజాసహకారాన్ని సంపాదించడంలో పూర్తిగా విఫలమైనాయని కూడా ఆయనన్నారు కమ్యూనిటీ ప్రాజెక్టులపై ఆదుంత్రిత్వ శాఖ నిర్వహించిన అయిదవ నివేదికపై నేడు రాజ్యసభలో శ్రీప్రసాదరావుగారు రెండు గంటలచర్చ ప్రారంభిస్తూ ప్రసంగించారు

కమ్యూనిటీ డెవలెప్‌మెంటు కార్యక్రమాలను, జాతీయ విస్తరణ పథకాలను అరేడ్ల క్రిందట ఎన్నో ఆశలు పెట్టుకొని ప్రారంభించారు పంచవర్ష ప్రణాళికలోని ఏ భాగానికి యిత్వంటివి బ్రహ్మాండమైన ప్రచారం ఈ కార్యక్రమాలకు ప్రభుత్వం యిచ్చింది ఇంత చేసినప్పటికీ వాటివల్ల ప్రజల ఉత్సాహం పెరగడానికి బదులు పూర్తిగా తగ్గిపోయిందని శ్రీ ప్రసాదరావు విమర్శించారు ఈ ఉద్యమంపై మైసూరులో శ్రీ ఎ డి గోర్వాలా ఇచ్చిన ప్రసంగం కూడా ఎలాంటి ఉత్సాహాన్ని కలుగచేయడం లేదన్నారు

ఈ ఉద్యమం విఫలంకావడానికి ప్రధాన కారణం దానిని తప్పుపద్ధతిలో ప్రారంభించడమేనని శ్రీ ప్రసాదరావుగారన్నారు. కమ్యూనిటీ ప్రాజెక్టు నిర్వాహకులు తీసుకొన్న చర్యలలో హెచ్చుభాగం మామూలు జనసామాన్యానికిగా భూస్వామ్యవర్గానికి లాభకరంగా పరిణమించాయి వ్యవసాయ కార్మికులకు, కౌలుదారులకు, పేదరైతులకూ, ఈ కార్యక్రమాల వలన ఎలాంటి ప్రయోజనం కలుగలేదు భూ సంస్కరణల కార్యక్రమాన్ని పూర్తిచేసివుంటే ప్రజల్లో తప్పనిసరిగా ఉత్సాహం ఎంతగానో పెగి వుండేదని శ్రీ ప్రసాదరావుగారు వివరించారు.

కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమాన్ని అమలు జరిపే పద్ధతులు ప్రజల సహకారాన్ని పొందేవిగా లేవనికూడా ఆయనన్నారు

ఇప్పటి వరకూ సమర్పించబడిన అన్ని నివేదికల్లోనూ కమ్యూనిటీ డెవలెప్‌మెంటు కార్యక్రమాలలో రెవెన్యూ అధికారులకు సంబంధం వుండరాదని పేర్కొనబడి ది అయినప్పటికీ నేటి వరకూ ఆ కార్యక్రమాలు మామూలు నిరంతర ఉద్యోగులు క్రిందనే నిర్వహించబడుతున్నాయని శ్రీ ప్రసాదరావు విమర్శించారు

శ్రీమతి పాదిత్రి నిగామ్ (కాంగ్రెసు - యు పి) మాట్లాడుతూ (కమ్యూనిటీ డెవలెప్‌మెంటు కార్యక్రమాలు సాధించిన అభివృద్ధిని మెచ్చుకొన్నారు శ్రీ ప్రసాదరావుగారు వాటి లోటుపాటులను మాత్రమే తన ప్రసంగంలో బయటకు తెచ్చారని ఆమె అన్నారు

డాక్టర్ కుంద్రా (స్వతంత్ర) మాట్లాడుతూ, తమకు దీనితో ఏమీ సంబంధం లేదని గ్రామస్థులు భావించే రీతిలో ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నట్లు తనకు కనిపిస్తున్నదన్నారు తమ మంత్రిత్వశాఖ యిదంతా చేస్తున్నట్లు గ్రామీణులు విశ్వసించే విధంగా అధికారులు వ్యవహరించాలన్నారు అప్పుడే ప్రజలు కమ్యూనిటీ డెవలెప్‌మెంటు కార్యక్రమాల్లో తోడ్పడగలరని తెలిపారు

శ్రీ ఎమ్ లింగం (కాం-మద్రాస్) సామాన్య ప్రజలు హృదయపూర్వకంగా బలపరచినప్పుడే ఈ కార్యక్రమాలు జయప్రదం కాగలవన్నారు

డాక్టర్ ఎ యస్ బోసు (త్రిపురా లెఫ్ట్) మాట్లాడుతూ కమ్యూనిటీ డెవలెప్‌మెంటు మంత్రిత్వశాఖవారు తమ తప్పులను, వైఫల్యాలను నిజాయితీగా ధైర్యంగా పేర్కొన్నందుకు మెచ్చుకొన్నారు దున్నేవారికి భూమిని పంచినప్పుడే ఈ ఉద్యమం జయప్రదం కాగలదన్నారు

శ్రీ యస్ చెన్నారెడ్డి (కాంగ్రెసు-ఆంధ్ర) శక్తి సామర్థ్యాలు, నిజాయితీగల వ్యక్తులకే కమ్యూనిటీ ప్రాజెక్టుల కార్యక్రమాలను అప్పగించాలనీ సూచించారు ఈ కార్యక్రమాలను నిర్వహించే అధికారులు ప్రజాతంత్ర వ్యవస్థపైనా, గ్రామీణ పునర్నిర్మాణ కార్యక్రమంపైనా, ప్రజలశక్తిపైనా విశ్వాసంవున్నవారై వుండాలన్నారు

శ్రీ పి నారాయణ నాయర్ (కమ్యూనిస్టు - కేరళ) మాట్లాడుతూ వికేంద్రీకరణకు, గ్రామస్థాయిలో వున్న పంచాయితీలకు తదితర సంస్థలకు అధికారాలను కాపాడ్చడం అప్పజెప్పడం మూలంగానే ప్రజల ఉత్సాహపూరితమైన సహకారాన్ని ఈ కార్యక్రమాలకు పొందించగలమని అన్నారు కేరళ ప్రభుత్వం తన పరిపాలనాయంత్రాన్ని పునర్నిర్మించడంద్వారా ఏ విధంగా గ్రామస్థాయిలో వికేంద్రీకరణను సాధించడానికి ప్రయత్నం చేస్తున్నదో శ్రీ నాయర్ వివరించారు

కమ్యూనిటీ డెవలెప్‌మెంటుశాఖ మంత్రి శ్రీ యస్ కె డే మాట్లాడుతూ బ్లాక్ డెవలెప్‌మెంటు ఆఫీసర్లను అయా ప్రాంతాల అవసరాలకు తగిట్లు ఎప్పటికప్పుడు మార్చడానిక

కొణితివాడ

భీమవరంతాలూకా కొణితివాడలో పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, వ్యవసాయకూలీలు 20 మంది కట్టి వేసిన చందా రు 30 లు ఇచ్చారు

నేలటూరు

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా నేలటూరులో 30 మంది తరఫోతరఫోసి రు 60 లు పార్టీకి విరాళమిచ్చారు

ZANDU

వనితకు వరప్రసాదము

సర్వర్తి వనితకు అమూల్యమని పుకరమైన బలవర కొఠధము. ఋతుపాల లోటుగలవారికిని వ్యాధి విముక్తిచాంది కోలుకొనుచున్నట్టి దున్ను ఉపయు కమైనది

సటావ్‌రెక్స్

జండూ ఫార్మసుటికల్ వర్క్సు లిమిటెడ్, గోకలి రోడ్ పొస్ట్ బాంబాయి 28



RITESHARP Pens CHORUPDEV BOMBAY 10

అడ్వర్టయిజుమెంటు నెం 27

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసు మరియు ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులో సెంట్రల్ శాఖలోని ఉద్యోగములకు నియామకము

ఈ క్రింద తెలిపిన ఉద్యోగములకు నరాసరి నియామకము చేయు నిమిత్తం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు 1959 సం॥లో యస్ యస్ యల్ సి - స్టాండర్డ్సులో జరుపు పోటీ పరీక్షలో ప్రవేశమునకు దరఖాస్తులు కోరబడుచున్నవి

(I) ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు మరియు ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసులలో లోయర్ డివిజన్ గుమాస్తాలు

(a) సెక్యూరిటీ తప్పక డిపాజిట్ చేయవలసినవి,

(b) సెక్యూరిటీ డిపాజిట్ చేయవలసిన అవసరము లేనివి,

(ii) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసులోని సెంట్రల్ బ్రాంచెస్‌లో లోయర్ డివిజన్ గుమాస్తాలు;

(iii) ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీసు, ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసులలో టైపిస్టులు, స్టెనోటైపిస్టులు

స్త్రీలుకూడ దరఖాస్తు చేయవచ్చును

వయసు మెట్రిక్ సర్టిఫికేట్ లేనట్లయితే 1-7-1958 తేదీ నాటికి 26 సంవత్సరాలకు తూగు మెట్రిక్ సర్టిఫికేటు పొందియున్నట్లయితే 1-7-1958 నాటికి 30 సంవత్సరాలకు తూగు

సెక్యూర్డు తరగతులు, సెక్యూర్డు తెగ, వెనుకబడిన తరగతులు లేక ఏకెస్సీ ఏరియాలోని కొండజాతి తెగలకు చెందిన అభ్యర్థుల విషయములో పై వయఃపరిమితి 5 సంవత్సరాలు హెచ్చింపబడును

విద్యార్హత యూనివర్సిటీ కోర్సులకు ప్రవేశార్హత కలిగి యస్ యస్ యల్ సి, హెచ్ యస్ సి హెచ్ యస్ యల్ సి, లేక మెట్రిక్యులేషన్ లేక కనీస సాధారణ విద్యార్హత లేక పైనాటికి సమాన మైన అర్హత కాకాలిక ప్రభుత్వోద్యోగులు, బార్ సర్వీస్ అభ్యర్థులు (ఏ ఎల్ ఎ పర్సనల్ కూడా), పూర్వ ఐన్మా ఉద్యోగులు, రక్షణశాఖ నుండి డిశ్చార్జి చేయబడిన సివిలియన్లు, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటు నుండి డిశ్చార్జి చేయబడిన లేక ఇంకా కంటిన్యూ చేయుచున్న అభ్యర్థులు, భారతప్రభుత్వ రేషనింగ్ అండ్ సప్లయిస్ డిపార్టుమెంటు నుండి రిట్రెంచి చేయబడిన అభ్యర్థులు వయసు విషయంలో కొంత కన్సెషన్ యివ్వబడును పాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులు, పై స్కీం, నేపీ, ఎమర్జెన్సీ పోస్టులలో పనిచేసిన అభ్యర్థులకు, విద్యార్హత వయసు విషయములో కొన్ని కన్సెషన్స్ యివ్వబడును పూర్వ హైదరాబాద్ ప్రభుత్వములో పనిచేసి రిట్రెంచి చేయబడినవారు (పూర్వ హైదరాబాద్ సైన్యంలో పనిచేసిన జాతుకూడా) విద్యార్హత కలిగియున్నట్లయితే దరఖాస్తు చేయవచ్చును వారికి వయసు విషయంలో కొద్ది కన్సెషన్ యివ్వబడును

కాంట్రాక్టు ప్రభుత్వోద్యోగులుగా డిశ్చార్జి చేయబడినవారు, ఆ ప్రభుత్వము అనుసరించిన ఎలాంటి కమిటీయొక్క సలహాల అనుసరణలో తీసివేయబడుటకు అవకాశమున్న ప్రభుత్వోద్యోగులు లేక కమిషన్‌చే సెలెక్టు చేయబడు రెగ్యులర్ క్యాండిడేట్లు లభించినప్పుడు తీసివేయబడు కాంట్రాక్టుద్యోగుల వయసు విషయంలో కొద్ది సడలింపు పొందుదురు

క్రింది తరగతి ఉద్యోగములలో నున్నవారు పైతేం ప్రమోషన్ కొరకు లేదా ట్రాన్స్‌ఫర్ కొరకు లేదా అధిక వేతనము కొరకు-వారివారి యజమాన్యము ఐటి యా పరీక్షకు దరఖాస్తు చేయవచ్చును (దీని విషయంలో యస్ యస్ యల్ సి స్టాండర్డులో జనరల్ ఎక్స్యూకేషనల్ టెస్ట్ జరుపబడును)

కమిషనర్‌వారి ఆఫీసులో దరఖాస్తులు పుచ్చుకొనుటకు ఆఖరు తేదీ 1959 జనవరి 17, శనివారం

క్రమపూర్వకముగా, అభిలషించు ఉద్యోగమును పేర్కొనుచూ, సంతృప్తికరముగా స్టాంపు అంటించబడిన స్వదస్తూరితో కవరును జత పరచి, సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్-దర్కాస్"కు క్రింది దరఖాస్తుఫారము, తదితర వివరములు పొందవచ్చును స్వదస్తూరితో కవరులేని దరఖాస్తులు గుర్తింపబడవు

NB స్వదస్తూరితో కవరు దీర్ఘ చతురస్రాకారముగానుండి కనీసం 9 అం పొడవుగలిగి 15 నయాపైసల పోస్టేజి అతికించివుండవలెను

కనిగిరి తాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్

కనిగిరి, డిసెంబరు 16

కనిగిరితాలూకా కమ్యూనిస్టు కౌన్సిల్ సమావేశం ఏకవారిపల్లె గ్రామములో యీనెల 6, 7 తేదీలలో శ్రీ యస్ సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది

వచ్చే మార్చి 15 నుండి మే ఆఖరు వరకు పార్టీనిధి వసూళ్ళు ప్రారంభించాలని పార్టీసభ్యులకు జాన్, జాలై నెలల్లో రాజకీయ పాఠశాలలు నడపాలని నిర్ణయించారు

7 వ తేదీ రాత్రి తాలూకా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ బాలు ఓలుల రెడ్డి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది తాలూకా పార్టీకార్యదర్శి శ్రీ కె గురుస్వామిరెడ్డి, శ్రీ యస్ మస్తాను, శ్రీ వాగంరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడారు నాగార్జున సాగర్ ప్రాజెక్టు ఎగువ శాఖల ఒకే దశలో పూర్తి చేయాలని, ముద్దపాడు ప్రాజెక్టును వెంటనే నిర్మించాలని, మెట్టప్రాంతాలైన కనిగిరి, పొదిలి తాలూకాలకు మాన్ ఖండ్‌నుండి విద్యుచ్ఛక్తిని కాలువలకు వెంటనే సప్లయిచేయాలని సభలో తీర్మానించారు

రేడియో

ఆదివారం డిసెంబరు 21

విజయవాడ

ఉదయం: 6.30 సుభోదయం 6.40 భక్తిరంజని; 7.0 తెలుగు వార్తలు, 7.15 కె ఆర్ మూర్తి 7.30 'వెంకటేశ్వర సుప్రభాతమ్ ఎమ్ ఎస్ సుబ్బులక్ష్మి (కుర్రాస్ నుండి రికార్డు), 7.50 హైదరాబాద్ ఎ నుండి రికార్డు, మధ్యాహ్నము 1.30 బడేగులామ్ అలీఖాన్ 1.50 తెలుగు వార్తలు, 2.0 హైదరాబాద్ నుండి రికార్డు, 3.0 రుక్మాంగద చరిత్రం సంగీత నాటిక, సాయంత్రం 6.0 స్థానిక ప్రకటనలు, 6.5 ప్రాంతీయ వార్తలు, 6.15 గ్రామస్థులకు, 7.0 తెలుగు వార్తలు, 7.15 గ్రామస్థులకు; 9.0 ఆం॥ వార్తలు 9.45 సంగీతోత్సవం (కుర్రాస్ నుండి రికార్డు), 11.0 సమాప్తి

హైదరాబాద్ (బి)

ఉదయం 6.30 సుప్రభాత్, 9.0 వేదమంత్ర, మధ్యాహ్నం 12.30 చిత్రజగత్, 2.0 బాలవినోదం 3.0 విజయవాడనుండి రికార్డు సాయంత్రం 6.15 గ్రామస్థులకు, 7.0 తెలుగు వార్తలు, 7.15 గ్రామస్థులకు; 9.0 ఆం॥ వార్తలు 9.15 లలిత్ సంగీత్, 9.30 విజయవాడ కథ, 11.0 సమాప్తి

బజారు ధరలు

విజయవాడ, డిసెంబరు 19

[మధ్యాహ్నం గం॥ 1 వరకు]

బంగారం ధరలు

మేలిమి పుట్టా	118	12 0
మోస	112	4 0
నగరము	75	0 0
కుండి 100 తులములు	188	8 0
తులము	1	15 0

ధాన్యం ధరలు కొత్తవి

24 నెంబరు రు	25	0 0
సంకరన్నాలు	23	0 0
12 నెంబరు	22	0 0
అక్కుర్లు	21	8 0
కనుము	21	0 0

బియ్యం ధరలు కొత్తవి

24 నెంబరు రు	58	0 0
సంకరన్నాలు	56	0 0
12 నెంబరు	54	0 0
అక్కుర్లు	53	0 0
కనుము	53	0 0
కొణాసుకి	52	0 0

అవరాల ధరలు

మినుములు 240 పౌ॥	49	0 0
కందులు	68	0 0
పచ్చపెసలు 280	80	0 0
పచ్చపెసలు (పొట్టవి) 52/-	60	0 0
పెసరలు (తేలికపాటి)	50	8 0
పెసరలు (పంచదారలు)	50	8 0
ధనియాలు (26 కుంచాలు) 24/-	26	0 0
ఉలవలు (కొత్తవి) 41/-	43	0 0
ఆముదాలు	89	8 0
పంచదార (ఉయ్యూరు)	104	8 0
కొబ్బరిబూరె దబ్బా	41	4 0
వెల్లుల్లి మణుగు	11	4 0
వెల్లం పౌరతి	4 6-0	6 4 0
మిర్చి ,, 17/-	24	0 0
నీరుల్లి ,, 1-9 0	2	8 0
చింతపండు ,, 5 8-0/-	6	12 0
నువ్వులనూనె ,,	33	8 0
కేరళనగపప్పు 177 పౌ॥		
జగ్గయ్యపేట కొత్తపప్పు	55	12 0
పల్లగొండ	56	12 0
మూడు మణుగు	16	8 0
,, కే 160 పౌనులు	20	6 0

యువజన సంఘనిధికి శ్రమదానం

పమర్రు, డిసెంబరు 12

బాపట్ల తాలూకా పమర్రు గ్రామ యువజన సంఘం ఇచ్చిన పిలుపునందుకొని, 12 మంది యువకులు, ఇద్దరు యువతుల పొగాట్లు చేసి, వచ్చినకూలి రు 28 లు యువజన సంఘానికి విరాళంగా యిచ్చారు

గ్రంథాలయానికి ప్రజల శ్రమదానం

మల్లవరం, డిసెంబరు 16

తర్చిపుగోదావరిజిల్లా నర్సాపురం తాలూకా మల్లవరం గ్రంథాలయ పుస్తకాభివృద్ధికి గ్రామయువకులు చేసిన కట్టెల శ్రమదానం చేసి రు 180 లు బహూకరించారు

అనుమ చిపల్లి ప్రజల ఆదర్శం

జగ్గయ్యపేట, డిసెంబరు 16

జగ్గయ్యపేటతాలూకా అనుమంచిపల్లి గ్రామంలో కమ్యూనిస్టుపార్టీ నిధికి 61 మంది మాదం ఎకరాలు తరిఓసి రు 45 లు విరాళం యిచ్చారు పార్టీతరఫున ఒక ఎకరం పొలంకౌలుకు తీసుకోదల్చారు ప్రతి పార్టీ సభ్యుడు అయిదు మానికలు కట్లు ఇవ్వాలని నిర్ణయించుకొని 60 మానికల ధాన్యం వసూలుచేశారు మూడు వ్యవసాయకూలీ కుటుంబాలు 81 మానికలు యిచ్చాయి ఈ కార్యక్రమంలో 15 మంది రైతుకూలీయువకులు పాల్గొన్నారు గ్రామంలో నూతన సాంప్రదాయం ప్రవేశపెట్టబడింది

కమ్యూనిస్టుపార్టీ నిధికి వరికోతలద్వారా రాష్ట్ర వ్యాప్తంగా శ్రమదానం

గన్నవరం, డిసెంబరు 17

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా బాపుబలేంద్రునిగూడెం రైతు, వ్యవసాయకార్మికులు 80 మంది వరికోత కోసి తద్వారా వచ్చిన రు 50 లు కమ్యూనిస్టు పార్టీ నిధికి సమర్పించారు

గొల్లనపల్లి

గొల్లనపల్లి గ్రామ రైతు, కూలీలు 60 మంది రు 50 లు

మర్లపాలెం

మర్లపాలెం గ్రామ రైతు, కూలీలు 80 మంది రు 29 లు

చినఆవుటుపల్లి

చిన ఆవుటుపల్లి వ్యవసాయ కార్మికుల మొదటి జట్టు రు 25 లు, రెండవ జట్టు రు 50 లు

ఉంగుటూరు

ఉంగుటూరు పార్టీ సభ్యులు, సానుభూతిపరులు రు 10 లు

కాటూరు

ఉయ్యూరులో 80 మంది కట్టివేత చేసి రు 85 లు.

బోళ్ళపాడు

బోళ్ళపాడు రైతు, కూలీ యువకులు 60 మంది రు 60 లు

ఉయ్యూరు

ఫ్యాక్టరీ కార్మికులు రైతు కూలీ యువకులు 110 మంది రు 125 లు

యాకమూరు

యాకమూరు రైతు కూలీ యువకులు 80 మంది రు 61 లు.

వీరవల్లి

వీరవల్లిలో 10 మంది రు 12 లు

అయినపూడు

అయినపూడులో కొంతమంది రు 50 లు

గుడ్లవల్లేరు

గుడివాడ తాలూకా పెంకెంద్ర, గుడ్లవల్లేరు గ్రామ యువకులు 40 మంది రు 40 లు

చిత్రం

చిత్రం గ్రామంలో 18 స్త్రీలు రు 21 లు

సావరగూడెం

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా సావరగూడెం గ్రామ ప్రజలు 70 మంది ఒక దళంగా వరికోతకోసి, 18 మంది రెండవ దళంగా కట్టివేత చేసి రు 116 లు యిచ్చారు

రామన్నపాలెం

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా రామన్నపాలెం పార్టీ సభ్యులు వ్యవసాయ కార్మికులు రైతు యువకులు, చెరకుతోట కార్మికులు, సానుభూతిపరులు మొత్తం రు 50 లు

కొమ్ముచిక్కాల

నర్సాపురం తాలూకా కొమ్ముచిక్కాల గ్రామ వ్యవసాయ కూలీలు పేదరైతులు, యువకులు 91 మంది కలసి వరికోతకోసి రు 75 లు కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు

జిన్నూరు

జిన్నూరుగ్రామ శివారు చాకిరేవు నుండి వ్యవసాయ కూలీలు 22 మంది రు 44 లు, జిన్నూరు పెదహంజవేటి వ్యవసాయ కూలీలు 50 మంది వరికోతలో వచ్చిన సొమ్ము సమర్పించారు

నందివాడ తాలూకాలో

నందివాడ తాలూకా పెంకెంద్ర, గుడ్లవల్లేరు గ్రామ యువకులు 40 మంది రు 40 లు

చిత్రం

చిత్రం గ్రామంలో 18 స్త్రీలు రు 21 లు

సావరగూడెం

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా సావరగూడెం గ్రామ ప్రజలు 70 మంది ఒక దళంగా వరికోతకోసి, 18 మంది రెండవ దళంగా కట్టివేత చేసి రు 116 లు యిచ్చారు

రామన్నపాలెం

పశ్చిమ గోదావరిజిల్లా తణుకు తాలూకా రామన్నపాలెం పార్టీ సభ్యులు వ్యవసాయ కార్మికులు

కేరళ ప్రభుత్వానికీ, తమకూ పెద్దగా తేడాలేదట!

కర్నూలులో ఆంధ్ర ముఖ్యమంత్రి ప్రసంగం

కర్నూలు, డిసెంబరు 17

"కేరళ రాష్ట్రాన్ని గూర్చి కమ్యూనిస్టులు తెగపొగడుతూంటారు కాని కేరళ ప్రభుత్వానికీ, మాకూ అట్టే చెప్పుకోతగ్గ తేడాలేదు" అని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ఇక్కడ జరిగిన బహిరంగ సభలో అన్నారు

సభ ఈనెల 14 వ తేదీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ మద్దూరి సుబ్బారెడ్డి అధ్యక్షతన జరిగింది

శ్రీ సంజీవరెడ్డి తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు

"నెల్రిందటి యిదే ప్లాట్‌ఫారంపై శ్రీ తరిమెల నాగిరెడ్డి, చంద్ర పుల్లారెడ్డిగారలు పుష్కలంగా చెప్పారని విన్నాను ఈ కమ్యూనిస్టులకు కాంగ్రెసును విమర్శించటమే ప్రధానంగాని, మేము చేస్తున్న మంచి పనులను గురించి ప్రజలకు చెప్పటమైగా ప్రధానంగా వ్యక్తులను గురించి విమర్శించటం పరిపాటి నేను మాత్రం శాశ్వతాయికి విమర్శలకు లోబడి కాని సిద్ధాంతాన్ని గురించే చెప్తాను

మనం స్వతంత్రమైన తర్వాత ప్రపంచంలోని అన్ని దేశాలతో సమానమైన స్నేహసంబంధాలు అమెరికా, బ్రిటన్‌లు శత్రుత్వములు కాదు రష్యా మిత్రత్వములు కాదు వారి నుండి వీరినుండి మనకు కావలసిన మంచి తీసుకొంటాము కాని, మన కమ్యూనిస్టులు "అమెరికా" బ్రిటన్‌లతో అసలు స్నేహం, సహకారాలు అక్కరలేదు, ఒక్క రష్యాతో మాత్రమే స్నేహంగా వుంటూ, వారితోనే అన్నివిధాల సహకారము తీసుకొండి, వారి పరిపాలనా విధానాన్ని యిక్కడ నెలకొల్పండి" అని అంటారు కాని అక్కడ ప్రజాస్వామ్యం లేదు ప్రభుత్వాన్ని ఎవ్వరైనా విమర్శిస్తే, తక్షణం కాల్చేయటమే శత్రువుల చేతులలో పత్రికలు లేవు వున్న పత్రికలన్నీ ప్రభుత్వానికి తప్పు చేసిన వారిని కోర్టులో హాజరు పర్చక ముద్దాయిని అరెస్టు చేయడం, టెలిఫోన్, టెలిగ్రాంలలో సాక్ష్యాలు చెప్పించటం, శిక్ష లు వేయటం - యివీ వారి న్యాయ విచారణ తీరు

'కేరళకు మాకు పెద్ద తేడాలేదు'

"1957 ఎన్నికలలో మన రాష్ట్రంలో కమ్యూనిస్టు మంత్రి వర్గాన్ని ఏర్పరుస్తామని ఆశతో పార్టీ చేశారు తిత్తుగా ఓడిపోయారు 1957లో ఎట్లాగో" మనరాష్ట్రంలోని క్రిస్టా, సుంటూరు జిల్లా లరక రాష్ట్రంలో మంత్రివర్గాన్ని ఏర్పరచాం ఆ రాష్ట్రాన్ని గురించి, పరిపాలన గురించి తెగపొగడుతుంటారు

యింత చెప్పుకున్నారుగదా, ఒక సారి వెళ్ళిచూడి రావాలని అనుకొని, దక్షిణజోనల్ కమిటీ సమావేశానికి వెళ్ళాను అక్కడ ఏమి చేశారన్న అనిపించే, రెడ్లమకరణాలు రు 50/- జీతాలు పెరగాలన్నారు ఏ రెండు మూడుపేల జనాభాగల గ్రామాలలో ఒకరికో, ఇద్దరికో జీతాలు పెంచితే ఆ గ్రామాలలో ప్రజలందరి జీవిత పరిస్థితులు పొగుపడినట్లేనా? నేను పెంచుతా - రు 100/- కాని నేను మన రెడ్లకు, కర్లాలకు ఒకటి చెప్పాను అకేమటంటే ట్రాన్సఫర్లకు ఒప్పుకోమని ఎందుకు ఒప్పుకొంటారు? యస్ జి వోలకు జీతాలు పెరగాలంటారు యిక్కడ కూడా కమిటీని వేశాను నివేదిక వేరింది కాని నేను గుమాస్తాలకు ఒకటి అడుగదలచుకున్నా— యిప్పుడే ప్రజలపై బరీకమైన పన్నులు వేశాము యిప్పుడు మీ జీతాలు పెంచాలంటే అదనంగా కొత్త పన్నులు వేయాలి మరి రోట్లమంది ప్రజలు ఎక్కువా, ఏదో 3 లక్షల మంది ప్రభుత్వోద్యోగులు ఎక్కువా - ఆలోచించమని అడుగుతున్నా అయినా ఎంతో కొంత పెంచేందుకు ప్రయత్నిస్తాను

యింకా ఏమిచేశారని చూశారు మంత్రులు వెళ్ళిచేసుకుంటున్నారు 60 ఏండ్లవాడు కాలేజి పిల్లను పెళ్ళి చేసుకున్నాడు-ఈ పెళ్ళిళ్ళు చూసిన తర్వాత వారికంటే చాలా చిన్న వాణ్ణిగదా-నే పెండ్లు రెండవపెళ్ళి చేసుకోవాలనే ఉబలాటపడ్డాను

"నేను వుండిన స్వల్ప వ్యవధిలో కొన్ని సభల్లో మాట్లాడాను ఆ మీటింగులలో మూతబిగించండి, కంపండి అని ప్రజలు పెంకెపెట్టి కోకటం జరిగింది వారికి విద్యా లేకపోవడం కమ్యూనిస్టులు ఏలుతున్న ప్రజలమవకాశం? అందుకని విద్యా యిస్తామన్నాం కమ్యూనిస్టు మంత్రిగారు యిటీవలే హైదరాబాదు వచ్చి అడిగారు వెంటనే 5000 టన్నుల యిచ్చాం యింకా యిస్తామన్నాం

"ధూళ సంస్కరణలన్నారు వారి కంటే ముందు నేను ప్రకటించాను కమ్యూనిస్టులు రు 3607/-లు గరిష్ట పరిమితి అంటారు నేను 5400/- లు అంటున్నాను మరి యీ మెత్తమైనా నిర్ణయించకపోతే వారికేతనము, వాళ్ల ఎల్లల కాలేజీ చదువులు, వైద్యము మొదలగు వాటికి సరిపోవాలి కదా - కేరళ ప్రభుత్వానికి మాకు అట్టే చెప్పుకోతగ్గ తేడాలేదు

అనేక ప్రాజెక్టులు కట్టామని అనేక కాలాలలో స్థానీకరాం దీనంతా చూడకుండా అనేక కర్మలు చేశారు, డబ్బు దుబారా అయిందని అంటున్నారు కడం ప్రాజెక్టు - నాగార్జునసాగర్ పై సంకిలిత్రిజ్జి పడిపోయాయి: నష్టం జరిగింది ఏంచేస్తాం, దానిలో ఏదో ఇంజనీరింగ్ పొరపాటుందట - మంచే కనిపెట్టేందుకు నేనేమీ యింజనీరును కాదుగదా?

మేము అదనంగా పన్నులు వేశామంటున్నారు! వేయకపోతే ఎట్లా? ఈ శాలేటలు - ప్రాజెక్టుల అనేకం కండిన ప్రణాళికలోలేవు కాటికి డబ్బు కావాలి కండిన ప్రణాళికలో 11 కోట్లు పన్నుల వేయమని కేంద్రమంటే, 22 కోట్లు వేశాము: కేంద్రము హర్షం వెలిబుచ్చారు"

డోర్నకల్ స్టేషన్ అభివృద్ధి

డోర్నకల్లు, డిసెంబరు 15

సెంట్రల్ రైల్వేలో కిరండలబాద్ - విజయవాడ లైనులోని డోర్నకల్ రైల్వే జంక్షన్ ప్లాట్‌ఫారంపై కప్పు వేయించాలని స్థానిక పురపాలక సంఘంవారు తీర్మానించి, ఆందోళనచేసిన ఫలితంగా 1959 60 సంవత్సరంలో ఈ పని ప్రారంభించడానికి రైల్వే బోర్డువారు నిర్ణయించారు

ఈ విషయం రైల్వేబోర్డు డోర్నకల్ మున్సిపాలిటీకి కొద్ది రోజుల క్రితం తెలియచేసింది

నీటివనరుల రిపేరికై ముందుకు వస్తున్న రైతులపట్ల ఉపేక్షతగదు

ఖమ్మం, డిసెంబరు 16

ఖమ్మంపెట్టుపద్ద మూసీ కట్టు కాలువ ఈ సంవత్సరం అధిక వర్షాలవల్ల అనేకచోట్ల గండు పడినది ఈ గండ్లు బాగుచేయ వలసిందిగా, అసిస్టెంటు ఇంజనీరుతో రైతులు చెప్పుకొన్నారు మరి మళ్ళీ ఖమ్మంలో సరిగ్గా కంట్రోల్ ప్రభుత్వం ధరిస్తుందని, ఇంజనీయరు ఇచ్చిన హామీపై రైతులందరు కలిసి రూ 700 వసూలు చేసుకొని గండ్లు పూడ్చించారు కాని ప్రభుత్వం చెల్లించ వలసిన డబ్బు ఇంతవరకు చెల్లించలేదు

ఇదేరకంగా ఖమ్మం పెట్టుపద్ద ముత్యాలగూడెం చెర్వు (దానవాయిగూడెం)కు పడినగండ్లుకూడ ఆ ఆయకట్టుదార్లు అధికారి హామీపై పూడ్చారు తుదిమయంలో ప్రభుత్వం ఖర్చుతో సరిగ్గాగం రైతులకు చెల్లించలేదు తుదిమయం కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ యస్. పెద్దన్న, పి డబ్ల్యు డి శాఖా మంత్రి కె వి పరసింగరావు దృష్టికి తీసుకొనివచ్చి, నీటివనరుల రిపేరికై ఇలా ముందుకు వస్తున్న రైతులకు అధికారులు ప్రోత్సాహమివ్వడానికిమాత్రమే చెప్పిన మాటకూడ నిలబెట్టుకోక పోవడం శోచనీయమనీ, రైతులకు చెల్లించవలసిన డబ్బును తక్షణం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు

తక్కాపీ రుణాలవసూళ్లు ఆపాలని టెలిగ్రాములు

పెద్దపల్లి, డిసెంబరు 14

పెద్దపల్లి తాలూకాలో భూమిశిస్తు కిస్తీల వసూలు వసూళ్లు చేయాలని పాతబకాయిలు, తక్కాపీ, బండి పోతుల రుణాల వసూళ్ళు క్రమక్రమం కాయిదా చేయాలని జిల్లా రైతు సంఘం తరఫున కార్యదర్శి శ్రీయుతులు రామారావుగారు రెవిన్యూ మంత్రి శ్రీ కె వెంకటస్వామిగారికి, క్రతిపక్ష నాయకులు శ్రీ పి సుందరయ్యగారికి టెలిగ్రాములు పంపారు వివిధ గ్రామాలనుండి రైతులుకూడ టెలిగ్రాములు పంపుతున్నారు

హ్యూమ్ సెప్టిక్ ట్యాంక్



మరుగు దొడ్లను శుభ్రపరచుటకు ఫీలగును



శాస్త్రీయమైన పరిశుభ్రత కొరకు నవీనభవనములలోను కాలనీలలోను సెప్టిక్ ట్యాంకులు విరివిగా వాడబడుచున్నవి ఈ సెప్టిక్ ట్యాంకులలో జరిగే బ్యాక్టీరియల్ యాక్షన్ ఆర్గానిక్ పదార్థములను మన ద్రవ వాయు పదార్థములుగా విభజించును వాయువులు వెంట్ పైపుద్వారా బయటకు పోవును హానిచేయని ద్రవపదార్థం సీపింగ్‌పిట్‌లోనికిగాని లేక తోటకు ఉపయోగపడేందుకు గాని అవుట్‌లెట్ ద్వారా పోవును చిన్నవైన మన పదార్థములు స్లడ్జ్ రూపంలో అట్టడుగున చేరి క్రమేణ తీసివేయబడును

సైజు డయా	కెపాసిటీ	ధర (నికరం)
30 అం	15 మంది వ్యక్తులకు	రు 225/-
36	25	260/-
42	30	335/-
48	50	420/-

తయారుచేసి వస్తువు చేయువారు

ది ఇండియన్ హ్యూమ్ పైప్ కంపెనీ, లి.

హెడ్డాఫీస్ కన్‌స్ట్రక్షన్ హౌస్ బల్లార్డ్ ఎస్టేట్ బొంబాయి

విజయవాడ ఫ్యాక్టరీ

రామవరప్పాడు (పోస్టు) (వయా) విజయవాడ, కృష్ణాజిల్లా



కాగజ్ నగర్‌లో జరుగనున్న సమ్మె

శాసనమండలిలో వాయిదా తీర్మానం

హైదరాబాద్, డిసెంబరు 17

కాగజ్ నగర్‌లో జరుగనున్న సమ్మె గురించి చర్చించాలని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ కంగారావు శాసన మండలిలో తెచ్చిన వాయిదా తీర్మానాన్ని చైర్మన్ త్రోసివేశారు

ప్రెసిడెంట్ పెన్

మృదువుగాను హాయిగాను వ్రాయును దీర్ఘకాలముండును



PRESIDENT
FOUNTAIN PEN
Sold Everywhere

వేతనాల బోర్డువారి మరికొన్ని ప్రతిపాదనలు

ఉపాధ్యాయుల జీతాలు

హైదరాబాద్, డిసెంబరు 19

ఆంధ్ర ప్రభుత్వం నియమించిన వేతనాలబోర్డువారి నివేదికలోని కొన్ని భాగాలను నిన్నటి ప్రకటించాం మరి కొన్ని భాగాలను నేడు ప్రకటిస్తున్నాం.

[ఈ కొత్త స్కేళ్ళను అమలు జరపటంవల్ల అయ్యే అదనపు ఖర్చులో రు 50 లక్షలను కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది ఈ మొత్తం రు 50 లేదా అనిపారపాటు నన్నటి 'విశాలాంధ్ర'లో ప్రకటించాం ఈ విషయం గమనించ ప్రార్థన కం]

ఉపాధ్యాయులలో హయ్యర్ గ్రేడ్ (మిడిల్ స్కూలింగ్ అయినవారు) వారికి 80-1-42-2-60 రూపాయల చొప్పున జీతాలస్కేలు వుంటుంది సెకండరీగ్రేడు (మెట్రిక్ స్కూలింగు అయినవారు) వారికి 45-2-55 3-100-4-120 రూపాయల జీతం స్కేలు, పట్టభద్రులకు 90-4-110-5-155-7½ 200 రూపాయల జీతం స్కేలు ఉంటాయి

ఉపాధ్యాయులు మినహా మిగతా స్థానిక సంస్థల ఉద్యోగుల జీతాలను గురించి వేతనాల సంఘం వారు తమ నివేదికను తర్వాత ప్రకటిస్తారు

కాల్దరతరగతి ఉద్యోగులు 40 శాతముంటి వున్నారు వీరికి నెలకు కనీసజీతం 56 రూపాయలు అంటుంది ఇందులో 26 రూపాయలు మూల వేతనం, మిగతాది కరవుభత్యం ప్రయాణపర్లలాంటి అర్థసౌకర్యాలు ఉద్యోగుల కనీసజీతం 71 రూపాయలు (ఇందులో మూలవేతనం 41 రూపాయలు) గుమాస్తాలలో అందరికన్న తక్కువ తరగతివారి కనీస జీతం 84 రూపాయలు (ఇందులో మూల వేతనం 50 రూపాయలు, కరవుభత్యం 34 రూపాయలు)

ప్రస్తుతం కొన్ని వందలరకాల జీతాల స్కేళ్ళు వున్నాయి వాటిని వేతనాల సంఘంవారు 30 రకాలకు తగ్గించారు ప్రస్తుతం కొందరికి రెండేళ్ళకొకసారి ఇంక్రిమెంటు ఇచ్చే పద్ధతి వుంది దాన్ని మార్చి అందరికీ ఏడాది కొక ఇంక్రిమెంటు పద్ధతి చేశారు

ఉద్యోగులు తమ ప్రస్తుత జీతాల స్కేలుననుసరించి, ఈ కొత్త స్కేలుననుసరించి దేన్నో ఒకదాన్ని ఎంచుకొనవచ్చును ఇందుకు మూడు నెల్ల వ్యవధి ఇచ్చారు వారు కొత్త స్కేలును ఎంచు ఆఫీసర్లు రోడ్డు ప్రయాణం చేస్తే కొత్త పక్షంలో ఈ కొత్త స్కేలులో వారికిచ్చే జీతం వారిప్రస్తుత జీతానికి ఎట్టిపరిస్థితిలో మూ తగ్గదు కొత్త స్కేలులో అతని జీతాన్ని వెనువెంటనే పుంజీ పున్నత స్థాయిలో నిర్ణయిస్తారు అదీకాక పనిచేసిన ప్రతి అయిదు సంవత్సరాలకు ఒక ఇంక్రిమెంటు చొప్పున రెండు ఇంక్రిమెంట్లవరకు వెంటనే ఇస్తారు

కరువు భత్యం

వేతనాల సంఘంవారు కరువు భత్యానికి నిర్ణయించిన తరగతులు యిలా

జీతం	కరువుభత్యం
రు 43 వరకు	రు 80
44 నుంచి 59 వరకు	85
60 ,, 149	88
150 ,, 179	90
180 ,, 209	93
210 ,, 239	98
240 ,, 269	98
270 ,, 299	98
300 ,, 349	100
350 ,, 399	105
400 ,, 499	110
500 ,, 1000	115

ఈ కొత్త స్కేళ్ళ నియమావళి వల్ల ఇంతకుముందిస్తున్న అనరూపాయల అదనపు కరువుభత్యం, నగర భత్యం, ఉపాధ్యాయుల కిచ్చిన అయిదురూపాయలు, ఇంటిఖర్చు అలవెన్సు వగైరాలను ఇకమీదట వేరే ఇవ్వరు

ఇప్పుడు క్రింతరగతి ఉద్యోగులకిచ్చే ప్రయాణభత్యం చాలతక్కువగా వుందనీ ఒకటినుంచి మూడవ గ్రేడువరకు గల ఉద్యోగులకు రైలు ప్రయాణం చేస్తే మైలుకు అరవయాపైసల చొప్పున ఇచ్చే భత్యం అన్యాయంగావుందనీ వేతనాల సంఘంవారి అభిప్రాయం అందువల్ల వారు ప్రయాణభత్యాలను ఇలా నిర్ణయించారు.

ఒకటి రెండు మూడు గ్రేడు ఆఫీసర్లకు రాష్ట్రంలో అయితే సింగిల్ ఫస్టుక్లాసు రైలు ప్రయాణ భత్యం, దినభత్యం వుంటుంది రాష్ట్రం వెలుపలి ప్రయాణాలకైతే ఒకటి మూడింట ఒకవంతు ఫస్టుక్లాసుభత్యం వుంటుంది రాత్రి ప్రయాణం చేస్తే దినభత్యం ఇవ్వడంలేదు అలాంటప్పుడు అర్థదినభత్యం ఇస్తారు.

ఒకటినుంచి 4వ గ్రేడు వరకుగల వారు కొత్త స్కేలును ఎంచు ఆఫీసర్లు రోడ్డు ప్రయాణం చేస్తే మైలుకు 50 నయాపైసల భత్యం

ఎనిమిదవగ్రేడు ఆఫీసర్లతీసుకొనే దినభత్యం రెండు రూపాయలు 44 నయాపైసలను రెండున్నర రూపాయలకు పెంచారు

కనీసం 13 గ్రేడువరకు గల ఉద్యోగులకు రూపాయి 75 నయాపైసలు దిన భత్యాన్నిస్తారు 44 రూపాయలలోపు జీతంగలవారికి రూపాయి పావలా దినభత్యం ముంటుంది

పుస్తకాల పంపిణీ

శాసనసభలో ప్రశ్నలు

హైదరాబాద్, డిసెంబరు 18

ప్రభుత్వంవారు కాంగ్రెసువారి పుస్తకాలనుకొని పంచిపెడుతున్నారనీ, అలాగే మా పుస్తకాలను కూడా కొంటారా అనీ సోషలిస్టు సభ్యుడు శ్రీ భాట్టం శ్రీరామమూర్తి గారు నేడు ఆంధ్ర శాసనసభలో ప్రశ్నించారు

రాజకీయ పార్టీల పుస్తకాలను కొని ఎలా పంచిపెడుతున్నారని అడిగారు

అందుకు మంత్రి సమాధానం ఇస్తూ కాంగ్రెసువారి పుస్తకాలను ప్రభుత్వం కొన్నదనీ, ఇతర పార్టీల వారి పుస్తకాలలోకూడా విలువైన సమాచారంవుంటే తప్పకుండా కొంటామనీ చెప్పారు

శ్రీ సుందరయ్యగారు విశాలాంధ్ర ప్రచురణాలయంవారు ఆంధ్రదర్శిని అన్న గ్రంథాన్ని ప్రచురిస్తున్నారనీ అందులో మన రాష్ట్రానికి చెందిన సమస్త సమాచారమూవుంది దాన్ని కొంటారా?

మంత్రి అలాంటి సమాచారం వుంటే తప్పకుండా ఆలోచిస్తాం

(ని ని)

విజయవాడలో శ్రీనివాస మహల్ ప్రారంభోత్సవం

విజయవాడ, డిసెంబరు 18

విజయవాడలోని కొత్తపేటలో శ్రీ పోతిన శ్రీనివాసరావుగారు నూతనంగా నిర్మించిన శ్రీ నివాస మహల్‌కు నేడు అతివైభవంగా ప్రారంభోత్సవం జరిగింది ముప్రసిద్ధ ఫిలిండిస్ట్రిబ్యూటర్ శ్రీసుందర్‌లాల్ నహతా గారు ప్రారంభోత్సవం చేశారు సభకు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి సుబ్బరాజుగారు అధ్యక్షతవహించారు శ్రీజయంతిలాల్ బాహుకు స్క్రీన్‌సు తెరిచారు కడుపటి శ్రీ సుందరలాల్ ప్రొజెక్టరును "స్విచ్‌ఆన్" చేయగా "ఝూర్ ఝునక్ పాయల్ బాజే" చిత్రంలోని కొన్ని రీల్సు, బిమల్‌రాయ్ చిత్రం "మధుమతి" లో నుంచి కొన్ని దృశ్యాలను ప్రదర్శించారు

సభలో డాక్టర్ టి వి రావు, విశాలాంధ్ర సంపాదకులు శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావుగార్లు, తదితరులు ప్రసంగించారు

ఉపన్యాసకు అందరూ శ్రీ పోతిన శ్రీనివాసరావుగారిని, వారి కుటుంబాన్ని ఇంత చక్కటిహాలు నిర్మించి నందుకు ప్రశంసించారు వారి తండ్రి నారాయణస్వామిగారని మొదలుకొని అందరూ విజయవాడ పట్టణ ప్రజలకు ముఖ్యంగా మనిషిపల్ కౌన్సిలర్లయితే టూ ఎంతో సేవచేస్తూవచ్చారని వివరించారు శ్రీనివాసరావుగారు, వారి కుటుంబమూ గత ముప్పయి ఏండ్లనుంచీ కళా సేవకై జీవితం అంకితం చేస్తూ సినిమా పరిశ్రమలో ఎంతో అనుభవాన్ని సంపాదించిన ప్రజ్ఞాశీలురని వక్తలంటారు

విజయవాడలోని మొట్ట మొదటి హాలు మూడతిసినిమాను 1928లో వారే నిర్మించారనీ, తదాదిగా నేటికి మూడతి సినిమా తీరి యాజమాన్యాన నడుపబడుతున్నదనీ, నేడు ప్రారంభించబడినశ్రీనివాసమహల్ ఆంధ్రాదేశంలో ఉత్తమ సినిమా థియేటరుగా ఉన్నదనీ, ఇందులో ప్రేక్షకులకు చక్కటి సౌకర్యాలు సమకూర్చారని చెప్పారు

ఆంధ్ర దేశంనలుమూలల నుండి వచ్చిన సినిమా పరిశ్రమలోని మిత్రబృందం, అనేకమంది పురప్రముఖులు, వ్యాపారస్తులూ యీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు అతిథులందరికీ శ్రీనివాసరావుగారి కుమారుడు శ్రీ వెంకట్రి ఆహ్లాదకరమైన స్వాగతమిచ్చారు

పోచంపాడు ప్రాజెక్టు ప్రథమ దశ

ద్వితీయ ప్రణాళికలోనే చేర్చాలని శ్రీ సుందరయ్య గారి విజ్ఞప్తి

హైదరాబాద్, డిసెంబరు 18

రు 14 కోట్ల ఖర్చుతో గోదావరి నదిపై నిర్మించాల్సిన పోచంపాడు ప్రాజెక్టు ప్రథమ దశను ద్వితీయ ప్రణాళికలోనే చేర్చేందుకు సిందిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్ని ఒత్తిడి చేయాలని, ఈ ప్రాజెక్టువల్ల 4 లక్షల ఎకరాలకు లాభం చేకూరుతుందని నేడు ఆంధ్ర శాసనసభలో ఎత్రోప్రియేషన్ బిల్లుపై ప్రసంగిస్తూ ప్రతిపక్ష నాయకులు శ్రీ సుందరయ్యగారు విజ్ఞప్తి చేశారు

దించిన ప్రజ్ఞాశీలురని వక్తలంటారు

విజయవాడలోని మొట్ట మొదటి హాలు మూడతిసినిమాను 1928లో వారే నిర్మించారనీ, తదాదిగా నేటికి మూడతి సినిమా తీరి యాజమాన్యాన నడుపబడుతున్నదనీ, నేడు ప్రారంభించబడినశ్రీనివాసమహల్ ఆంధ్రాదేశంలో ఉత్తమ సినిమా థియేటరుగా ఉన్నదనీ, ఇందులో ప్రేక్షకులకు చక్కటి సౌకర్యాలు సమకూర్చారని చెప్పారు

ఆంధ్ర దేశంనలుమూలల నుండి వచ్చిన సినిమా పరిశ్రమలోని మిత్రబృందం, అనేకమంది పురప్రముఖులు, వ్యాపారస్తులూ యీ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు అతిథులందరికీ శ్రీనివాసరావుగారి కుమారుడు శ్రీ వెంకట్రి ఆహ్లాదకరమైన స్వాగతమిచ్చారు

పోలీసుశాఖలో లంచగొండితనం

పండిత పంత్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 17

పోలీసు శాఖలోనూ, ఉన్నతోద్యోగులలోనూ నేడున్న అవినీతి, లంచగొండితనం వలన విపరీతమైన దుష్ఫలితాలు ఏర్పడుతున్నాయని నిన్న స్పెషల్ పోలీసుశాఖ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ వేతనవ్యవహారాలమంత్రి పండిత పంత్ అన్నారు

ఈ అవినీతిని, లంచగొండితనాన్ని తొలగించడంవలన ప్రజలకే గాక పోలీసుశాఖకు, మన ప్రభుత్వానికి కూడా మంచి చేకూరుతుందని ఆయన అన్నారు

పండిత పంత్ తన ప్రసంగంలో యిలా ఇలా అన్నారు

లంచగొండితనాన్ని నిర్మూలించడంలో నిమగ్నులైవున్న ఆఫీసర్లు అత్యంత జాగరూకతతో వ్యవహరించాలి ఏదీ వారి దృష్టిలోకి రాకుండా వుండకూడదు వారుతమ వెలివిలేటలను వృద్ధి చేసుకోవాలి ఎందువల్లనంటే లంచగొండి తనం ఎల్లప్పుడూ రహస్యంగా జేరకనుకుంటి తెలివిలేటలు, సమయస్ఫూర్తి వుంటేనేగాని దానిని కనుగొని బయటకు లాగడానికి వీలు గాదు

నేడుల్లో జరుగుతున్న జాప్యాన్ని తొలగించాలి విచారణలను, దర్యాప్తులను త్వరత్వరగా సాగించాలి ఉన్నత వర్గంలో వున్న ఆఫీసర్లనుండి అతనగా సమాచారాన్ని సేకరించగలగాలి

పశ్చిమ జర్మనీకి మికోయాన్ హెచ్చరిక

వార్సా, డిసెంబరు 18

"పశ్చిమ జర్మనీ సైనికవాదుల దురాక్రమణ పథకాలను సోవియటూ, సోషలిస్టు శిబిరంలోని ఇతర దేశాలూ ఎంత మాత్రమూ సహించవు"ని సోవియట్ ఉపప్రధాని అనస్తాస్ మికోయాన్, పోలెండు రాజధాని వార్సాలో ఒక సభలో ప్రసంగిస్తూ హెచ్చరించారు

రెండవ ప్రపంచ యుద్ధానంతరం తూర్పుజర్మనీ పోలెండులు మధ్యఓడర్, నిస్సినదులపై ఏర్పరచిన సరిహద్దును శాశ్వతమైన సరిహద్దు అనీ, అది శాంతి ప్రజాయుతమైన సరిహద్దు అనీ ఆయన బలపరచారు

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ ప్రతినిధివర్గ మొకటి మంగళవారంనాడు వార్సా వచ్చింది దీనికి మికోయాన్ నాయకులు వార్సాలోని నోవోట్కో లోహపరిశ్రమ కార్మికుల సభలో నిన్న ప్రసంగిస్తూ మికోయాన్ సైనికయాలు తెలివిలేనివని పోలెండు అధికార వార్తాసంస్థ ప్రకటించింది

సాయుధ తిరుగుబాటు జరిగినప్పుడూ, మూడుపుక్కడిగా ఖూనీలు జరిగినప్పుడు-ఈ రెండు సందర్భాల్లో పోలీసులు తుపాకులు కాల్చకచ్చునని చార్టర్ లోహియా అభిప్రాయం వెలిబుచ్చారు

పార్లమెంటు భవనం ముందు మహారీ సత్యాగ్రహుల ప్రదర్శన

బొంబాయి రాష్ట్ర విభజన సమస్యపై లోక్‌సభలో మొత్తం ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

['విశాలాంధ్ర' విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 18

బొంబాయిరాష్ట్రాన్ని రెండు భాషారాష్ట్రాలుగా విభజించాలని కోరుతూ సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన దాదాపు మూడువేలమంది వలంటీర్లు నేడు పార్లమెంటు భవనంముందు పెద్దఎత్తున ప్రదర్శనలు జరిపారు మహారాష్ట్రకు చెందిన అన్ని రాజకీయపక్షాలవారు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు ఈ ప్రదర్శనల్లో పాల్గొన్నారు ప్రదర్శనలో రెండు వందలమంది పైచిలుకు స్త్రీలుకూడా పాల్గొన్నారు ఈప్రదర్శనకు బొంబాయికమ్యూనిస్టుమేయర్ శ్రీ యస్ యస్ మిరాజ్‌కర్ నాయకత్వం వహించారు

ఇదే సమయంలో బొంబాయి రాష్ట్ర విభజన సమస్యను చర్చించాలని కోరుతూ ప్రతిపాదించినవాయిదా తీర్మానాలకు అనుమతి నిరాకరించినందున లోక్‌సభలో నేడు మొత్తం ప్రతిపక్షసభ్యులంతా వాకౌట్ చేశారు

రాజ్యసభలోకూడా ఈ సమస్యను గురించి చర్చించాలని భూపేష్‌గుప్త కోరారు దీనిపై రాజ్యసభ అధ్యక్షులు శ్రీ రాధాకృష్ణన్ ఏమీ చెప్పకపోవడంతో శ్రీ గుప్తకూడా సభవదలి మహారాష్ట్ర సమితి వాలంటీర్ల ప్రదర్శనల్లో పాల్గొన్నారు

రాజ్యసభలోని మహారాష్ట్ర, గుజరాత్ జనతాపరిషత్ నాయకుడు శ్రీ దయాభాయ్ పటేల్‌కూడా సభవారితో బయటికివచ్చి ప్రదర్శకుల్ని కలుసుకున్నారు

బొంబాయి నగరం, బెల్గాం, కార్వార్ ప్రాంతాలతో కలుపుకుని సంయుక్త మహారాష్ట్ర నిర్మాణం జరగాలని, "ఏకభాషాప్రాంత ప్రతిపత్తి మూలత్వం", "మరాఠీ-గుజరాతీ భాయి భాయి" నినాదాలతో సమితి వలంటీర్లు ప్రదర్శనలు జరిపారు సత్యాగ్రహులలో ముఖ్యులు - సంయుక్త మహారాష్ట్ర సమితి అధ్యక్షుడు శ్రీ యస్ యస్ జోషి, బొంబాయి మాజీ ముఖ్యమంత్రి శ్రీ నర్వాసీ, పార్లమెంటు సభ్యుడు శ్రీ యు ఆర్ ఘాటిల్, బొంబాయి శాసనసభ్యుడు శ్రీ పి కె అత్రే, హిందూమహాసభ నాయకుడు శ్రీ జి కేకపాండే

ప్రదర్శకులు మహారాష్ట్ర విప్లవ నాయకుడైన శివాజీ నామమీద ఐల్వంతఘడ్కే చిత్రపటాన్ని చేత బూనారు

బొంబాయి మేయర్ శ్రీ మిరాజ్‌కర్ మాట్లాడుతూ ఏకభాషా రాష్ట్ర నిర్మాణమే మహారాష్ట్ర ప్రజల బాంధవ్యాన్నారు సహేతుకమైన ఈ ప్రజాబాంధవ ఈడేర్చాలనేదే వారి కోర్కె అని అన్నారు ఇతర రాష్ట్రాలమధ్య తలెత్తిన సరిహద్దు తగాదాల పరిష్కారానికి ఉపయోగించినమాత్రాన్నే మైసూర్-బొంబాయి సరిహద్దు పరిష్కారానికికూడా ఎందుకు వుపయోగించరని శ్రీ మిరాజ్‌కర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు

శ్రీ ఎస్ ఎ డాంగే, శ్రీ భూపేష్ గుప్త, శ్రీ గోపాలన్ తదితర పార్లమెంటు సభ్యులు సత్యాగ్రహులద్దేశించి ప్రసంగించారు శుక్రవారం సాయంత్రంవరకు ఈ సత్యాగ్రహం జరపడానికి తాము నిర్ణయించుకున్నామని ప్రదర్శకులలో ఒకరన్నారు

ప్రదర్శకులు పార్లమెంటుభవనంలోకి అడుగుపెట్టకుండా బందోబస్తుగావున్న పోలీసులు అడ్డుకున్నారు

నేడు లోక్‌సభలో బొంబాయి తీర్మానాన్ని త్రోసివేసేముందు స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు, హోంమంత్రి శ్రీ పంత్ ప్రసంగిస్తూ, పార్లమెంటు రూపొందించిన చట్టాన్ని ఉల్లంఘించడానికి ప్రదర్శనల్ని ప్రయోగించడం తగదని చెప్పారు

సభనుండి వాకౌట్ చేసేముందు కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీడాంగే మాట్లాడుతూ భాషారాష్ట్ర సమస్యపై తమ అభిప్రాయాల్ని తెలుపుకోడంకోసం దాదాపు మూడు వేల పైచిలుకు ప్రజలు యిక్కడికి వచ్చారని, వీరంతా లోక్‌సభలో ప్రకటించడం సాధ్యంకాదు గనుక వారిని కలుసుకొని, వారి కోర్కెలు, అభిప్రాయాలు తెలుసుకోవలసిందిగా లోక్‌సభ సభ్యులు, హోంమంత్రి బయటికిరావడం మంచిదని విజ్ఞప్తి చేశారు

చీరెల ప్రదర్శనం

విజయవాడ గవర్నరుపేట ఏలూరురోడ్ సెంటరులోని శ్రీ టి. వి. రాఘవయ్యగారి భవనంలో

డిసెంబరు 15 నుండి 21, 1958 వరకు

జరుపబడును ప్రవేశ రుసుము లేదు

ప్రతిరోజూ సా॥ 4 గం ల నుండి 8 గం వరకు
ఆదివారం : ఉ॥ 10 1 వరకు
సా॥ 4 8 , వరకు

20 తేదీ శనివారం మహిళలకు మాత్రమే ప్రవేశము

ALL INDIA HANDICRAFTS BOARD,
MINISTRY OF COMMERCE & INDUSTRY,
GOVT OF INDIA.

విళంబినామ సంవత్సర
చాంద్రమాన మార్గశిరమాసం
శుద్ధ దశమి రా 11-39
రేవతి మ 1-58

టిక్కెట్టు లేకుండా చేసే ప్రయాణాన్ని అరికట్టాలి...

టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేయడం
గౌరవకరమైన విషయం కాదు

ప్రయాణీకులకు సుఖప్రయాణం చేకూర్చడం కోసం
టిక్కెట్లు లేకుండా చేస్తున్న ప్రయాణాలను
పూర్తిగా అరికట్టాలి

అల్లా చేయడానికి దయచేసి మాకు
సాయపడండి! టిక్కెట్టు లేకుండా ప్రయాణం
చేస్తున్న వ్యక్తి మీ కంటబడిన ప్రతిసారి
టిక్కెట్లను పరీక్షచేసే ఉద్యోగికి అతనిని
చూపించండి! ఈ అసౌకర్య కారణాన్ని దేశానికి
వాటిల్లుతున్న నష్టాన్ని నివారించడం నిమిత్తం
అందరి హృదయపూర్వక సహకారం అవసరం

— దక్షిణ రైల్వేచే ప్రకటించబడినది



నాణ్యతకు
సాటి లేనిది

కార్ల్టన్స్
గోల్డ్ సీల్



ఉత్తమ అమ్మకపు
గుర్తుగల
కొత్త 'ప్యాకెట్'

పూర్తి
ఘాటు

10 గం ప్యాకెట్లు 30 నయా పైసలు
60 సిగరెట్లు రూ॥ 1-50

నేషనల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా
లిమిటెడ్ వారి ప్రొడక్ట్

GS II TE

సంపాదకవర్గం: పొట్టూరి హనుమంతరావు (అధ్యక్షులు), కాట్రగడ్డ రాజగోపాలరావు ఏటుకూరి బలరామమూర్తి; విశాలాంధ్ర పత్రికా సమితి తరపున ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు స్వతంత్ర అచ్చు ప్రెస్సు విజయవాడ 3.